RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 17, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 18 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

# మహిళా రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలి

## ఎంపీలకు ప్రధాని మోదీ పిలుపు

- ★ మీ ఆత్మ ప్రబోధానుసారం నడుచుకోండి
- ★ పార్లమెంటు సభ్యులకు ప్రధాని మోదీ పిలుపు
- ★ లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు
- ★ ఇది యుగాలుగా మహిళలకు నిరాకరించిన హక్కు అని, వారికి న్యాయం చేయాలని వ్యాఖ్య
- ★ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాని హామీ



ఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ చరిత్రాత్మక బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి చరిత్ర సృష్టించాలని ఆయన పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. మిగతా..2లో



## మహిళా బిల్లుతో నవశకం.. ఏపీలో మాత్రం 'రెడ్‌బుక్' రాజ్యమేలుతోంది

- మహిళా శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చు
- మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని కితాబు
- కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి

2లో

అమరావతి: దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిన ఈరోజు దేశ చరిత్రలో ఒక గొప్ప రోజని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని కొనియాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో

## పాంపీలో పురాతన 'మెషిన్ గన్'.. వెలుగులోకి 2000 ఏళ్ల నాటి యుద్ధ రహస్యం!



2లో

పాంపీ గోడలపై, పురాతన 'మెషిన్ గన్' లాంటి ఆయుధం వాడిన గుర్తులు

క్రీ.పూ. 89లో రోమన్ జనరల్ సూలా ఈ దాడి చేసినట్లు పరిశోధకుల నిర్ధారణ




## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

- ❖ 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి
- ❖ యూకేతో పాటు యూరప్ దేశాల్లో పర్యటించనున్న జగన్
- ❖ కుటుంబంతో కలిసి 25 రోజుల పాటు విదేశీ పర్యటన
- ❖ పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు సీబీఐకి ఇవ్వాలని కోర్టు ఆదేశం

అమరావతి: వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. మిగతా..2లో



2లో

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రభుత్వం నట్టేట ముంచింది: కవిత

- ఆరు నెలల్లోగా పీఆర్సీ అమలుచేస్తామన్న హామీ ఏమైందని ప్రభుత్వానికి కవిత ప్రశ్న
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేశారని విమర్శ
- రిటైర్మెంట్ బకాయిల కోసం వృద్ధాప్యంలో ఉద్యోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కల్వకుంట్ల కవిత

# దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉంది

## ధాన్యం సేకరణ కోసం కేంద్రమంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

- ★ వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలి
- ★ కేంద్రమంత్రి జోషితో రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ
- ★ 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలి
- ★ యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుంది
- ★ రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చ



హైదరాబాద్: యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్‌ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు తెలంగాణ అనుకూలమని మిగతా..2లో

## నాసిక్ టీసీఎస్‌లో బలవంతపు మతమార్పిడి..

### తీవ్రంగా స్పందించిన మహారాష్ట్ర సీఎం

టీసీఎస్ లైంగిక వేధింపులు, మత మార్పిడి ఆరోపణలపై తొలిసారి సీఎం స్పందన

దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందన్న సీఎం

సంస్థలో జరిగిన ఘటనను గుర్తించిందంటూ టీసీఎస్‌పై ప్రశంస

టీసీఎస్ యాజమాన్యం పోలీసుల దర్యాప్తుకు సహకరిస్తోందని వెల్లడి




మహారాష్ట్ర: నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) యూనిట్‌లో జరిగిన లైంగిక వేధింపులు, బలవంతపు మత మార్పిడి ఆరోపణలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారిగా స్పందించారు. ఈ ఘటన 'కార్పొరేట్ జిహాద్' చర్య అని తేలితే, దాని మూలాలను గుర్తించేందుకు మిగతా..2లో

# 20 ఏళ్లలో నేను చేయలేనిది.. ప్రియాంక 5 నిమిషాల్లో చేసింది

## రాహుల్ వ్యాఖ్యలతో లోక్‌సభలో నవ్వులే నవ్వులు

- హోంమంత్రి అమిత్ షాను తన ప్రసంగంతో ప్రియాంక నవ్వించారని ప్రశంస
- తనకు, ప్రధానికి కుటుంబ సమస్యలు లేవంటూ చమత్కారం
- రాజకీయాల్లో తన సోదరి నుంచి ఎంతో నేర్చుకోవాలని వ్యాఖ్య



ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాపై ప్రశంసల వర్షం కురిపించారు. తాను 20 ఏళ్లలో సాధించలేనిది, ప్రియాంక కేవలం ఐదు నిమిషాల్లో మిగతా..2లో

## చిన్న గెలాక్సీలలోనూ బ్లాక్ హోల్స్.. భారత శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త కోణం



2లో

పాలపుంత చుట్టూ ఉన్న చిన్న గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉండొచ్చని భారత శాస్త్రవేత్తల అధ్యయనం వెల్లడి

ఈ పరిశోధన చేపట్టిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ శాస్త్రవేత్తలు



2లో

## డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగితే ఊరుకోం: లోక్‌సభలో మిథున్ రెడ్డి

- ప్రత్యేక హోదా అంశాన్ని లోక్ సభలో గుర్తు చేసిన మిథున్ రెడ్డి
- హోదా ఇస్తామని చెప్పి.. ఆ తర్వాత చట్టంలో లేదని తప్పించుకున్నారని విమర్శ
- డీలిమిటేషన్ విషయంలో అదే పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరిక



2లో

## సభికులను నవ్విస్తూనే ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంకా గాంధీ

- లోక్ సభలో ఆకట్టుకున్న వయనాడ్ ఎంపీ తొలి ప్రసంగం
- 21 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో సుతిమెత్తగా ప్రభుత్వాన్ని చురకలు
- నెహ్రూ పేరుతో చమత్కారం.. డీలిమిటేషన్ పై ఘాటు హెచ్చరిక




## తేజస్వి సూర్యపై చర్యలు తీసుకోవాలంటూ పొన్నం లేఖ.. డీజీపీ స్పందన ఏమిటంటే..!

- తెలంగాణలో దుమారం రేపుతున్న తేజస్వి సూర్య వ్యాఖ్యలు
- క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి పొన్నం లేఖ
- చట్టసభల్లో సభ్యులు మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు లేదన్న డీజీపీ

హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యల దుమారం ఇప్పుడు న్యాయపరమైన మలుపు తిరిగింది. మిగతా..2లో

## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్



2లో

అరేబియా సముద్రంలో క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు వెల్లడి

ఈ నెల 20 నుంచి 21 వరకు పాకిస్థాన్ నోటమ్ జారీ

ఈ నెల 22 నుంచి 25 వరకు భారత్ నోటమ్ జారీ

## పాంపీలో పురాతన 'మెషిన్ గన్'..
## వెలుగులోకి 2000 ఏళ్ల నాటి యుద్ధ రహస్యం!

ఢిల్లీ: పాంపీ నగరం అనగానే క్రీ.శ. 79లో వెసువియస్ అగ్నిపర్వతం బద్దలై బూడిద కింద సమాధి కావడం గుర్తుకొస్తుంది. కానీ, ఆ వినాశనానికి సుమారు 170 సంవత్సరాల ముందే అక్కడ జరిగిన ఓ భీకర యుద్ధానికి సంబంధించిన కీలక ఆధారాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పురాతన కాలం నాటి 'మెషిన్ గన్'గా పిలిచే 'పాలిబోలోస్' అనే శక్తిమంతమైన ఆయుధాన్ని అక్కడ వాడినట్లు పరిశోధకులు గుర్తించారు. ఇటలీకి చెందిన కాంపానియా, బోలోగ్నా యూనివర్సిటీల పరిశోధకులు అధునాతన లేజర్ స్కానింగ్ , 3డి డిజిటల్ ఇమేజింగ్ టెక్నాలజీ సహాయంతో ఈ ఆవిష్కరణ చేశారు. పాంపీ ఉత్తర ప్రాంతంలోని కోట గోడలపై బాణాల దాడికి సంబంధించిన ప్రత్యేకమైన గుర్తులను గుర్తించారు. సాధారణ కాటపల్ట్ దాడుల్లా కాకుండా, ఈ గుర్తులు చిన్నవిగా, గుంపులుగా ఉన్నాయి. ఒకే చోటు నుంచి వేగంగా బాణాలను ప్రయోగించడం వల్లే ఇలాంటి గుర్తులు ఏర్పడతాయని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. ఈ దాడి క్రీ.పూ. 89లో రోమన్ జనరల్ లూసియస్ కార్నెలియస్ సూలా పాంపీని ముట్టడించినప్పుడు జరిగిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తన తూర్పు మధ్యధరా సైనిక చర్యల సమయంలో సూలా ఈ అధునాతన ఆయుధాన్ని, దాని టెక్నాలజీని పొంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పాలిబోలోస్ అనేది ఒకేసారి అనేక బాణాలను వేగంగా సంధించగల రిపీటింగ్ కాటపల్ట్. గ్రావిటీ ఫీడ్ మ్యాగజైన్ సహాయంతో బాణాలను ఆటోమేటిక్‌గా లోడ్ చేసుకుని నిరంతరాయంగా దాడి చేయగల సామర్థ్యం దీనికి ఉంది. ఈ ఆయుధానికి సంబంధించిన భౌతిక అవశేషాలు ఏవీ లభించనప్పటికీ, గోడలపై ఉన్న ఈ బాలిస్టిక్ గుర్తులే దాని వాడకానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం గ్రంథాల్లో మాత్రమే ప్రస్తావన ఉన్న పాలిబోలోస్ ఆయుధం వాస్తవంగానే ఉనికిలో ఉండేదని ఈ పరిశోధన నిరూపించింది. ఈ వివరాలు ఎండీపీఐ (ఎండీపీఐ) జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి
## 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

ఢిల్లీ: అరేబియా సముద్రంలో క్షిపణి విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు భారత, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి నోటమ్ (నోటీసెస్ టు ఎయిర్‌మెన్) జారీ చేశాయి. క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇరుదేశాలు తెలిపాయి. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ఆయా దేశాలు నోటమ్, మారిటైమ్ అడ్వైజరీ వంటివి జారీ చేయడం సహజమే. అయితే ఇప్పుడు రెండు దేశాలు ఒకేసారి నోటమ్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. ఏప్రిల్ 20 తెల్లవారుజామున 3 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. 200 కిలోమీటర్ల మేర క్షిపణి విన్యాసాల జోన్‌గా పాకిస్థాన్ ప్రకటించింది. అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ విన్యాసాలకు హెచ్చరికలు జారీ చేసింది. భారత్ 400 కిలోమీటర్ల మేర క్షిపణుల విన్యాసం కోసం జోన్‌గా ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన సంవత్సరం తర్వాత ఇరుదేశాలు ఆయుధ పరీక్షలపై ప్రకటన చేయడం గమనార్హం.

## చిన్న గెలాక్సీలలోనూ బ్లాక్ హోల్స్..
## భారత శాస్త్రవేత్తల పరిశోధనలో కొత్త కోణం

ఈ పరిశోధన భవిష్యత్ టెలిస్కోపుల ద్వారా చేసే అధ్యయనాలకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందని వ్యాఖ్య

ఢిల్లీ: విశ్వంలో అతిపెద్ద గెలాక్సీల కేంద్రాల్లోనే కాకుండా అతి చిన్న గెలాక్సీలలోనూ కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఉండే అవకాశం ఉందని భారత శాస్త్రవేత్తల తాజా అధ్యయనం వెల్లడించింది. మన పాలపుంత గెలాక్సీ చుట్టూ పరిభ్రమించే మరుగుజ్జు గోళాకార గెలాక్సీలలో మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయని తమ డేటా సూచిస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వివరాలను సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన కె. ఆదిత్య, అరుణ్ మంగళం ఈ కీలక అధ్యయనం చేపట్టారు. వీరు నక్షత్రాలు, డార్క్ మ్యాటర్ హేలో, కేంద్రంలోని కృష్ణబిలం అనే మూడు గురుత్వాకర్షణ భాగాలతో కూడిన డైనమిక్ మోడళ్లను రూపొందించారు. అత్యంత నాణ్యమైన స్టెల్లార్ కైనమాటిక్ డేటాను ఉపయోగించి, ఈ గెలాక్సీలలో నక్షత్రాలు ఎలా కదులుతున్నాయో విశ్లేషించారు. ఒకవేళ ఆ గెలాక్సీల కేంద్రంలో కృష్ణబిలం ఉంటే, దాని ద్రవ్యరాశిని అంచనా వేయడానికి ఈ సమాచారాన్ని ఉపయోగించారు. ఈ పరిశోధనపై అరుణ్ మంగళం మాట్లాడుతూ.. "మా మోడళ్లు, డేటాను పరిశీలించినప్పుడు ఈ మరుగుజ్జు గెలాక్సీలలోని కేంద్ర కృష్ణబిలాల ద్రవ్యరాశిపై కచ్చితమైన పరిమితులు విధించగలిగాం. సాధారణంగా వీటి ద్రవ్యరాశి పది లక్షల సౌర ద్రవ్యరాశుల కంటే తక్కువగా ఉంటుంది. కొన్ని గెలాక్సీలలో ఇంకా తక్కువ విలువలు ఉండే అవకాశం ఉంది. ఈ గెలాక్సీలలో కచ్చితంగా భారీ కృష్ణబిలాలు ఉండాలని మా డేటా చెప్పడం లేదు. కానీ, మధ్యస్థ పరిమాణ కృష్ణబిలాలు ఉండేందుకు మాత్రం మా డేటా పూర్తిగా అనుకూలంగా ఉంది" అని వివరించారు. పెద్ద గెలాక్సీల కేంద్రాలలో సూపర్‌మాసివ్ కృష్ణబిలాలను గుర్తించడం సాధారణమే. కానీ, పాలపుంత చుట్టూ ఉండే మరుగుజ్జు గెలాక్సీలు చాలా కాంతిహీనంగా, వాయువులు లేకుండా, డార్క్ మ్యాటర్‌తో నిండి ఉంటాయి. దీంతో వీటిలో కృష్ణబిలాలను నేరుగా గుర్తించడం అత్యంత కష్టతరం. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం గెలాక్సీలు, కృష్ణబిలాల పరిణామ సిద్ధాంతాలకు, భవిష్యత్ పరిశీలనలకు చాలా ముఖ్యమైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులో ఐఐఏ ప్రతిపాదించిన నేషనల్ లార్జ్ ఆప్టికల్ టెలిస్కోప్ , ఎక్స్‌ట్రీమ్లీ లార్జ్ టెలిస్కోప్ వంటి అత్యాధునిక పరిశీలనా సౌకర్యాలు రాబోతున్నాయి. ఇవి అతి తక్కువ కాంతివంతమైన, చిన్న గెలాక్సీలలోని నక్షత్ర కదలికలను కూడా కచ్చితంగా కొలవగలవు. అలాంటి పరిస్థితుల్లో ఈ అధ్యయనంలో ప్రతిపాదించిన ఏకీకృత సంబంధం ఆ డేటాను విశ్లేషించడానికి ఒక బలమైన ఫ్రేమ్‌వర్క్‌గా ఉపయోగపడుతుందని అరుణ్ మంగళం తెలిపారు.

## సభికులను నవ్విస్తూనే
## ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంకా గాంధీ

ఢిల్లీ: వయనాడ్ ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ వాద్రా తన తొలి ప్రసంగంతో పార్లమెంటును ఆకట్టుకున్నారు. శుక్రవారం 21 నిమిషాల పాటు సాగిన ఆమె ప్రసంగంలో వాగ్ధాటి, వ్యంగ్యం, రాజకీయ చతురత కలగలిసి కనిపించాయి. అధికార పక్షాన్ని ఇరుకునపెట్టేలా చమత్కారాలు విసురుతూనే, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సైతం నవ్వించి తనదైన ముద్ర కనబరిచారు. మహిళా రిజర్వేషన్లపై జరిగిన చర్చలో ప్రియాంక మాట్లాడుతూ.. తరచూ బీజేపీ విమర్శించే నెహ్రూ ప్రస్తావనను తెలివిగా వాడుకున్నారు. 'మహిళా హక్కులకు పునాది వేసింది నెహ్రూ అనే వ్యక్తి. కంగారుపడకండి.. మీరు భయపడే జవహర్‌లాల్ నెహ్రూ గురించి నేను చెప్పడం లేదు, ఇది చరిత్ర' అంటూ మోతీలాల్ నెహ్రూ రిపోర్ట్‌ను ప్రస్తావించారు. 1928లోనే మహిళలకు సమాన హక్కుల ప్రతిపాదన జరిగిందని, 1931లో సర్దార్ పటేల్ అధ్యక్షతన కరాచీ సెషన్‌లో తీర్మానం నెగ్గిందని ప్రియాంక గుర్తుచేశారు. ప్రసంగం మధ్యలో హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. 'మీ వ్యూహాలు, ప్రణాళికలు చూస్తుంటే, ఒకవేళ ఈ రోజు చాణక్యుడు బతికి ఉంటే ఆయనే షాక్‌కు గురయ్యేవారు' అని ప్రియాంక అనగానే, అమిత్ షా గట్టిగా నవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. అదే సమయంలో, మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంపై ప్రియాంక తీవ్రంగా విరుచుకుపడ్డారు. డీలిమిటేషన్ పేరుతో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదిస్తే దేశంలో ప్రజాస్వామ్యమే మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసంగం ముగిసే సమయానికి సభలోకి వచ్చిన సోదరుడు రాహుల్ గాంధీ, ప్రియాంకను అభినందిస్తూ 'ఇదే వేగాన్ని కొనసాగించు' అని ప్రోత్సహించారు. మొత్తంమీద, తన తొలి ప్రసంగంతోనే ప్రియాంక గాంధీ లోక్‌సభలో ఒక బలమైన గొంతుకగా నిలవనున్నారనే సంకేతాలు స్పష్టంగా ఇచ్చారు.

## డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగితే ఊరుకోం:
## లోక్‌సభలో మిథున్ రెడ్డి

అమరావతి: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. గతంలో విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 'ప్రత్యేక హోదా' ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో లేదంటూ తప్పించుకున్నారంటూ మండిపడ్డారు. ఇప్పుడు డీలిమిటేషన్ విషయంలో కూడా అదే తీరు పునరావృతమైతే సహించేది లేదని ఆయన తెగేసి చెప్పారు. డీలిమిటేషన్ అనేది దేశ నిర్మాణానికి ఉపయోగపడాలి తప్ప, ప్రతిపక్షాలను అణగదొక్కే సాధనంగా మారకూడదని ఆయన హితవు పలికారు. ముఖ్యంగా ఏపీలో లోక్‌సభ స్థానాల విషయంలో ఒక్క సీటు తగ్గినా, లేదా రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా ఏ చిన్న అన్యాయం జరిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం ఇదే అంశంపై స్పందిస్తూ.. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య సీట్ల కేటాయింపులో సమానత్వం ఉండాలని, అప్పుడే డీలిమిటేషన్‌కు అసలైన సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. సీట్ల పంపకాల్లో తేడాలు వస్తే పోరాటం తప్పదని పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. జనాభా నియంత్రణ పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించేలా ఈ ప్రక్రియ ఉండకూడదన్నదే వైసీపీ ప్రధాన డిమాండ్‌గా కనిపిస్తోంది.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను
## ప్రభుత్వం నట్టేట ముంచింది: కవిత

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కల్వకుంట్ల కవిత మరింత ఉధృతం చేశారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రస్తుత ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన కవిత, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోగా పీఆర్సీ అమలు చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించిన ఆమె, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక అవసరాలైన హెల్త్ స్కీం, వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రిటైర్మెంట్ బకాయిల కోసం వృద్ధాప్యంలో ఉద్యోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఐదు వాయిదాల కరవు భత్యం ఊసే లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని ఆమె ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టే నిరసన ప్రదర్శనలకు తెలంగాణ జాగృతి తరపున తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తాము అండగా ఉంటామని స్పష్టం చేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును
## ఏకగ్రీవంగా ఆమోదించాలి

మొదటి పేజి తరువాయి

చరిత్ర సృష్టించాలని ఆయన పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇది దేశంలోని సగం జనాభా అయిన మహిళలకు దక్కాల్సిన హక్కు అని, వారి శక్తికి కొత్త అవకాశాలు కల్పించాలని కోరారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలు కోసం ప్రభుత్వం ఈ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ బిల్లును 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి అమలు చేయడమే లక్ష్యంగా అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. భవిష్యత్తులో జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తర్వాత ఈ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "దయచేసి మీ మనస్సాక్షి చెప్పినట్టు నడుచుకోండి. మీ కుటుంబంలోని మహిళలను గుర్తుచేసుకోండి. ఇది మహిళలకు మనం ఇస్తున్నాం అనుకోకండి... యుగాలుగా వారికి నిరాకరించబడిన హక్కును తిరిగి ఇవ్వడం మన బాధ్యత అని గుర్తించండి" అని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదం ఘనతను ప్రతిపక్షాలే తీసుకోవచ్చని, తనకు క్రెడిట్ అవసరం లేదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రస్తుతం లోక్‌సభలో ఈ బిల్లులపై చర్చ కొనసాగుతుండగా, శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. ఈ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందితే దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని పేర్కొన్నారు.

## 20 ఏళ్లలో నేను చేయలేనిది..
## ప్రియాంక 5 నిమిషాల్లో చేసింది

మొదటి పేజి తరువాయి

ప్రియాంక కేవలం ఐదు నిమిషాల్లో సాధించిందని సరదాగా వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితంలో ఆమె నుంచి తాను చాలా నేర్చుకోవాల్సి ఉందని బహిరంగంగా అంగీకరించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలతో సభలో నవ్వులు విరిశాయి. "నేను 20 ఏళ్లలో చేయలేని పనిని మా సోదరి 5 నిమిషాల్లో చేసి చూపించింది. ఆమె ప్రసంగం చూసి చాలా గర్వపడ్డాను. ఆమె హోంమంత్రి అమిత్ షాను నవ్వించారు" అని రాహుల్ అన్నారు. నేడు మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ ప్రభుత్వంపై గట్టిగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ.. "ఈనాటి రాజకీయ చాణక్యాన్ని చూసి చాణక్యుడు బతికుంటే ఆశ్చర్యపోయేవారు" అని చురకలు అంటించగా, అమిత్ షా నవ్వారు. లోక్‌సభలో మూడు కీలక బిల్లులపై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... తనకు, ప్రధానమంత్రికి కుటుంబ సమస్యలు లేవంటూ మరో చమత్కారం విసిరారు. దీంతో సభ్యులంతా మరోసారి పగలబడి నవ్వారు. ఈ సందర్భంగా 'నారీశక్తి'ని ప్రశంసించిన రాహుల్, ప్రతి ఒక్కరి జీవితంలో మహిళలు ముందుండి నడిపే శక్తిగా ఉంటారని కొనియాడారు. తన చిన్నతనంలో చీకటంటే భయపడినప్పుడు, తన నాయనమ్మ జీవిత సత్యాలు నేర్పి ధైర్యం చెప్పిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.

## నాసిక్ టీసీఎస్‌లో
## బలవంతపు మతమార్పిడి..

మొదటి పేజి తరువాయి

మూలాలను గుర్తించేందుకు దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపుతామని హెచ్చరించారు. ఈ ఘటన అత్యంత తీవ్రమైనదని, దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందని అన్నారు. సంస్థలో జరిగిన ఈ ఘటనను గుర్తించినందుకు ఆయన టీసీఎస్‌ను అభినందించారు. కంపెనీ యాజమాన్యం కూడా ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందని, పోలీసులకు దర్యాప్తులో సహకరిస్తోందని తెలిపారు. ఈ ఘటనకు మూల కారణాలు తెలుసుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టబోమని హెచ్చరించారు. పోలీసులు ఇప్పటి వరకు ఎనిమిది మందిని అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారని అన్నారు.

బాధితురాలు పలుమార్లు ఫిర్యాదు చేసింది: నాసిక్ పోలీస్ కమిషనర్

ఈ ఘటనకు సంబంధించి నాసిక్ పోలీస్ కమిషనర్ సందీప్ కార్నిక్ మాట్లాడుతూ, బాధితురాలు తన సమస్యపై పలుమార్లు హెచ్‌ఆర్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని అన్నారు. పైగా పని ప్రదేశాల్లో ఇలాంటివి సహజమని చెప్పి ఆమెను పోలీసులకు ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. నిందితులకు అతివాద భావజాల గ్రూపులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

## తేజస్వి సూర్యపై చర్యలు
## తీసుకోవాలంటూ పొన్నం లేఖ..
### డీజీపీ స్పందన ఏమిటంటే..!

హైదరాబాద్: తెలంగాణ అస్తిత్వంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యల దుమారం ఇప్పుడు న్యాయపరమైన మలుపు తిరిగింది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన తేజస్విపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి లేఖ రాశారు. అయితే, ఈ లేఖపై స్పందించిన డీజీపీ, చట్టసభల పరిధిలో జరిగే చర్చలపై పోలీసులకు ఉండే పరిమితులను స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యులు మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసు విభాగానికి ఉండదని ఆయన తేల్చిచెప్పారు. మరోవైపు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం తన పోరాటాన్ని ఆపడం లేదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఇంతలా కించపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నోరు మెదపకపోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై జరిగిన చర్చలో తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు కోట్లాది మంది తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచాయని, ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, ఒక ప్రాంత చరిత్రను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యూరప్ పర్యటనకు
## జగన్‌కు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

## మహిళా బిల్లుతో నవశకం..
## ఏపీలో మాత్రం 'రెడ్‌బుక్' రాజ్యమేలుతోంది

అమరావతి: దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిన ఈరోజు దేశ చరిత్రలో ఒక గొప్ప రోజని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని కొనియాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ బిల్లుతో దేశ భవిష్యత్తు మారబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చని, ఇప్పటికే వైసీపీ ఈ బిల్లుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని, ఆయన హయాంలో అమలైన 90 శాతం పథకాలు మహిళా సాధికారత కోసమే రూపొందించబడ్డాయని ఆమె పేర్కొన్నారు. అయితే, ఇదే సమయంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై విడదల రజని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జగనన్న హయాంలో దిశ యాప్, మహిళా పోలీస్ స్టేషన్లు, జీరో ఎఫ్ఐఆర్ వంటి వినూత్న కార్యక్రమాలతో మహిళలకు భద్రత కల్పిస్తే... నేడు చంద్రబాబు హయాంలో కేవలం 'రెడ్‌బుక్' పాలన మాత్రమే సాగుతోంది" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్, చంద్రబాబులు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారిని వెనక్కి తెచ్చారా? అని నిలదీశారు. మహిళల పట్ల అఘాయిత్యాలకు పాల్పడుతున్న కూటమి ఎమ్మెల్యేలు, నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రజని ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయిలో వారి రక్షణను గాలికి వదిలేయడం శోచనీయమన్నారు.

## దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో
## తెలంగాణ అగ్రగామిగా ఉంది

మొదటి పేజి తరువాయి

తెలంగాణ అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్ కు గాను యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని వివరించారు. యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, అందువల్ల యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రికి చెప్పారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. 201415 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ. 1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని శ్రీ ప్రహ్లాద్ జోషి గారికి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గాను పోషకాహార బియ్యాన్ని పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ పరిధిలో పంపిణీ చేసేవారని, ఇటీవల దానిని నిలిపివేశారని పేర్కొంటూ వెంటనే పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి గారు, సెక్రటరీ కో-ఆర్డినేషన్ అద్వైత్ సింగ్ గారితో పాటు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణాదికి అన్యాయం జరగదు..
## రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి

హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణలో సాగుతున్న ప్రచారాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మీడియా ముఖంగా మాట్లాడిన ఆయన... ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ 'నార్త్ వర్సెస్ సౌత్' వివాదాన్ని సృష్టించేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సమన్యాయం చేస్తారని, జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీలో సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 నుంచి 59కి పెరిగే అవకాశం ఉందని ఆయన గణాంకాలను వివరించారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీ తన సీట్లు ఎక్కడ పోతాయో అన్న భయంతో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ ఫార్ములా అసలు ఆయనది కాదని, అది అసదుద్దీన్ ఓవైసీ వెనుక ఉండి చెప్పించిన ఫార్ములా అని ఆయన ఆరోపించారు. కేవలం హైదరాబాద్‌లో ఎక్కువ ఆదాయం వస్తుందని అక్కడ సీట్లు పెంచమంటారా? అని ప్రశ్నించిన ఆయన... డబ్బున్న చోట ఓటు విలువ ఎక్కువగా ఉండాలని కోరుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని నిలదీశారు. మహిళలను అణగదొక్కే రాజకీయాలకు ఎంఐఎం కేంద్ర బిందువుగా మారిందని, విపక్షాలన్నీ కలిసి మహిళా నాయకత్వాన్ని అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సంధుపై ట్రంప్ ప్రశంసలు

ఢిల్లీ: అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందనడానికి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు అత్యంత ఆప్తమిత్రుడని, ఆయన దేశం కోసం అద్భుతంగా పనిచేస్తున్నారని ట్రంప్ కొనియాడారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన 40 నిమిషాల సుదీర్ఘ ఫోన్ సంభాషణలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి పునరుద్ధరణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఇదే క్రమంలో ఢిల్లీ నూతన లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జీత్ సింగ్ సంధుపై కూడా ట్రంప్ ప్రశంసలు కురిపించారు. అమెరికాలో భారత రాయబారిగా సంధు అందించిన సేవలు ఇరుదేశాల బంధాన్ని బలోపేతం చేశాయని, ఆయన నేతృత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి..
## రూ.8,175 కోట్లతో లిథియం బ్యాటరీ ఫ్యాక్టరీ

అమరావతి: ఏపీకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.8,175 కోట్ల వ్యయంతో లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రముఖ సంస్థ వారీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఫ్యాక్టరీని నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమ కోసం ఏపీ ప్రభుత్వం 300 ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం 16 గిగావాట్ అవర్ సామర్థ్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో సెల్, ప్యాక్, స్టోరేజ్‌కు అవసరమైన బ్యాటరీలను తయారు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ భారీ పరిశ్రమ రాబోతోంది. ఇటీవల కాలంలో విశాఖకు ఐటీ, అనకాపల్లికి పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు వస్తున్నాయి. ఇక ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న వారీ సంస్థకు గుజరాత్, అమెరికాలోని టెక్సాస్‌లో సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్లు ఉన్నాయి. సుమారు 30 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందింది. భవిష్యత్తులో ఈ ప్లాంట్‌ను మరింత విస్తరించాలని వారీ సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) లిథియం అయాన్ సెల్స్, బ్యాటరీ ప్యాక్‌ల తయారీ సామర్థ్యాన్ని 20 గిగావాట్ అవర్ వరకు పెంచాలని భావిస్తోంది. విద్యుత్ నిల్వకు కీలకమైన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) తయారీపై దృష్టి సారించనుంది. దేశంలోనే ఇటువంటి ప్రాజెక్టులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పారిశ్రామిక చిత్రపటంలో ఈ ఫ్యాక్టరీ కీలకపాత్ర పోషించనుంది.

## మమతా బెనర్జీ పాదయాత్రలో అనూహ్య ఘటన..
## దూసుకొచ్చిన యువకుడు

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన వేళ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యటనలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. పటిష్ఠమైన భద్రతా వలయం మధ్య ఆమె ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తుండగా, ఊహించని విధంగా ఒక యువకుడు రక్షణ కవచాన్ని ఛేదించుకుని నేరుగా ఆమె వద్దకు దూసుకురావడంతో తీవ్ర కలకలం రేగింది. అభిమానులకు అభివాదం చేస్తూ దీదీ ముందుకు సాగుతున్న సమయంలో, జనం మధ్య నుంచి మెరుపు వేగంతో వచ్చిన ఆ యువకుడు ఒక్కసారిగా ఆమె కాళ్లు మొక్కే ప్రయత్నం చేశాడు. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామంతో మమతా బెనర్జీ దిగ్భ్రాంతికి లోనయ్యారు. భద్రతా సిబ్బంది తేరుకునేలోపే ఆ యువకుడు ముఖ్యమంత్రికి అత్యంత సమీపంలోకి వచ్చేయడంతో అక్కడ ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది అతడిని అడ్డుకుని పక్కకు లాగేశారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలో మమతా బెనర్జీ పలుమార్లు గాయపడిన చేదు అనుభవాలు ఉండటంతో, తాజా భద్రతా లోపం తృణమూల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన నింపింది.

## జగన్ దెబ్బకు భయపడిపోయిన సింగపూర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అంటే సింగపూర్‌కు మొదటి నుంచీ సానుకూల దృక్పథం ఉండేదని, వైకాపా ప్రభుత్వం దాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టిన సింగపూర్ సంస్థల్ని అప్పటి సీఎం జగన్ తీవ్ర వేధింపులకు గురిచేసి వెళ్లగొట్టారని, దాంతో వాళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా ఆంధ్రప్రదేశ్‌కి రావాలంటే భయపడిపోయారని చెప్పారు. వారికి నచ్చజెప్పి మళ్లీ నచ్చజెప్పి రాష్ట్రానికి రప్పించేందుకు చాలా శ్రమపడాల్సి వచ్చిందన్నారు. సింగపూర్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ పరిపాలనా విధానాలపై శిక్షణ కోసం ఈ నెల 21 నుంచి 27 వరకు ఆ దేశంలో పర్యటించనున్న రాష్ట్ర మంత్రులతో చంద్రబాబు గురువారం మధ్యాహ్నం విందు సమావేశం నిర్వహించారు. ఉత్తమ పరిపాలనా విధానాలు, అభివృద్ధిలో సింగపూర్ ప్రపంచానికి ఒక నమూనాగా నిలిచిందని సీఎం అన్నారు. ప్రజలకు ఇంకా వేగంగా, మెరుగ్గా, అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవల్ని అందించేందుకు అమలు చేయాల్సిన విధానాల్ని సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయాలని మంత్రులకు సూచించారు. సింగపూర్‌లో తగినంత స్థలం లేకపోవడం వల్ల ప్రభుత్వం మలేషియాలో ఎకనమిక్ జోన్ అభివృద్ధి చేస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైకాపా హయాంలో జగన్ రాజధానిపై కక్షకట్టకుండా, సింగపూర్ సంస్థల్ని తరిమికొట్టకుండా ఉంటే.. ఆ ఎకనమిక్ జోన్ అమరావతిలోనే అభివృద్ధి చేసేవారని ఆయన పేర్కొన్నారు.

సార్.. వాళ్లు మీ స్ఫూర్తితోనే షెడ్యూల్ రూపొందించినట్టున్నారు!

సింగపూర్‌లో శిక్షణ తరగతుల్ని ఉదయం 8 గంటలకే మొదలుపెట్టి రాత్రి 7 గంటలకు ముగించేలా షెడ్యూల్ రూపొందించడంపై మంత్రులు ఛలోక్తులు విసురుకున్నారు. 'సార్.. మీ నుంచి స్ఫూర్తి పొందే వారు అంత సుదీర్ఘంగా షెడ్యూల్ తయారు చేసినట్టున్నారు' అని ఒకరిద్దరు మంత్రులు సీఎంతో అన్నారు. పర్యటన తొలిరోజు ఉదయం 6.30 గంటలకు సింగపూర్‌లో విమానం దిగితే, ఉదయం 8.30 గంటలకే క్లాసులు మొదలు పెట్టేస్తున్నారని వారు తెలిపారు. సీఎం స్పందిస్తూ.. కష్టపడాలని, ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయితేనే సమర్థంగా పనిచేయగలమని పేర్కొన్నారు.


# త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రోడ్డు భద్రత వారోత్సవాల కి సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో త్రివేణి విద్యార్థులు వనీషా రెడ్డి, మెహక్ ముస్కాన్, సాకేత్ రామ్, లాస్య, చంద్ర సిద్ధార్థ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో ఎప్పుడు అత్యుత్తమ ప్రతిభ ని కనబరుస్తారనీ తెలియజేశారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, తదితరులు అభినందించారు.

## వల్లాపురం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి 3 కోట్ల 23 లక్షల రూపాయలు నిధులు మంజూరు

**– నిధులు మంజూరు పట్ల బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Planning Department - Special Development Fund for Welfare and Development Activities(SDF), 2026-27 – According administrative sanction for taking up "(14) developmental works with an estimated cost of Rs.323.50 lakh, at Sri Mallikarjuna Swamy Temple, Vallapuram(v), Mudigonda(M), in Madhira Assembly Constituency, Khammam District" under SDF – Orders – Issued.

PLANNING (VI) DEPARTMENT

G.O.Rt.No.87 Dated:17-04-2026

Read:

U.O. No.22787/Endts.II/A2/2024, dt.19.11.2024, from the Revenue (Endowment) Department.

ORDER

In the reference read above, the Revenue (Endowments) Department has requested for sanction for taking up "Certain developmental works with an estimated cost of Rs.323.50 lakh, at Sri Mallikarjuna Swamy Temple, Vallapuram(v), Mudigonda(M), in Madhira Assembly Constituency, Khammam District" under SDF.

2. Government after careful examination, hereby accord administrative sanction for taking up the following "(14) developmental works with an estimated cost of Rs.323.50 lakh, at Sri Mallikarjuna Swamy Temple, Vallapuram(v), Mudigonda(M), in Madhira Assembly Constituency, Khammam District", under the scheme Special Development Fund for Welfare and Development Activities, for the year 2026-27.

| Sl. No. | Details of the work | Estimated cost (Rs. in lakh) |
|---|---|---|
| 1 | Construction of Sri Gangamma Temple | 24.00 |
| 2 | Construction of Sri Muthyalamma Temple | 24.00 |
| 3 | Construction of Vimanagopuram over existing Garbhalayam | 20.00 |
| 4 | Construction of Arch Gate | 8.50 |
| 5 | Construction of Dormitory Halls | 60.00 |
| 6 | Construction of Prakaram Wall around the Temple | 46.00 |
| 7 | Construction of Toilet & Bathrooms | 50.00 |
| 8 | Construction of Vahanasala | 8.50 |
| 9 | Construction of Pakashala | 8.50 |
| 10 | Construction of Store Room | 8.50 |
| 11 | Construction of Kalyana Mandapam | 23.00 |
| 12 | Construction of Yagnasala | 9.50 |
| 13 | Construction of Navagraha Mandapam | 6.00 |
| 14 | Construction of Pongal Shed | 27.00 |
| | Total | 323.50 |

3. The District Collector, Khammam shall arrange to ground the works in consultation with the Endowments Department after receipt of the line estimates



ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.3 కోట్ల 23 లక్షల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందదాయకం, అభినందనీయం. ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా గ్రామ ప్రజల విశ్వాసానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. గత రెండు దశాబ్దాలుగా ప్రతి శివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి దర్శనం చేసుకుంటూ, భక్తి భావాన్ని చాటుతూ వస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క లు ఈ దేవస్థానం పట్ల చూపుతున్న అనుబంధం ఎంతో ఆదర్శప్రాయం.ఈ నిధులతో దేవాలయం మరింత అభివృద్ధి చెంది, భక్తులకు సౌకర్యాలు పెరిగి, ప్రాంతీయ ఆధ్యాత్మిక ప్రగతికి తోడ్పడుతుంది. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా ప్రశంసనీ యమైనది. ఈ దేవస్థానం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐనలా నరసింహారావు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి, వల్లాపురం గ్రామ ప్రజలు, ముదిగొండ, చింతకాని మండల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదేండ్లయినా ప్రజల గుండెల్లోనే

**– సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**– ఘనంగా దండి భాస్కర్ పదవ వర్ధంతి వేడుకలు**




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: సిపిఐ నేత, సీనియర్ జర్నలిస్ట్ దండి భాస్కర్ భౌతికంగా మన మధ్య లేక పదేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలో గల ఆయన స్మారక స్తూపం వద్ద పదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ దండి భాస్కర్ ఎంతో ధైర్యశాలి అని, ఎంతటి విపత్తు వచ్చినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొనే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.జర్నలిస్టుగా కూడా భాస్కర్ ప్రజల గొంతుకగా పనిచేస్తూ అధికారులను తన రాతలతో మేల్కొల్పే వారని తెలిపారు. దళితులు, బడుగు బలహీన వర్గాల పక్షాన భాస్కర్ ఓ వేగుచుక్కలా, నోటిలో నాలుకలా ఉండేవారని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా "భాస్కర్ అన్నకు చెప్పుకోవాలి" అనే స్థాయిలో ప్రజల నమ్మకాన్ని పొందిన మహానుభావుడని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను సాధించినప్పుడే మనం అర్పించే నిజమైన ఘన నివాళి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నగర కార్యదర్శి జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాది సాంబశివరెడ్డి, మేకల శ్రీనివాసరావు, మెడకంటి చిన్న వెంకటరెడ్డి , పగడాల మల్లేష్ , బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మోహన్ రావు, ఉన్నం రంగారావు, బానోతు రామకోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లతా దేవి,సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ, ప్రజాపక్షం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఖమ్మం రూరల్ మండల విలేకరులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, ఉపేందర్, రంగారావు, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, అశోక్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 35 వ డివిజన్ లో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన



మహిళలకు ఉపయోగం చేకూరుతుందని అన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, అధికారులు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పీఆర్సీ నివేదిక తక్షణమే వెంటనే అమలు చేయాలి

**– సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి**

**– రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి**




ఎర్రుపాలెం, నేటి శుభోదయ ::: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీజీ జెఎసి ఎర్రుపాలెం మండలం కమిటీ డిమాండ్ చేశారు. టిజిఈ జేఏసీ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేయటం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనలో టీజీఈ జెఏసి జిల్లానాయకులు అనుమోలు కోటేశ్వరరావు, సంగిరెడ్డి, కంచర్ల శ్రీనివాసరావు, బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, పి జి హెచ్ ఎం శ్యాం బాబు, బి ముత్తయ్య, ప్రతాపరెడ్డి, బాలయ్య, భానోత్ శివుడు, కేజీబీవీ కృష్ణవేణి మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు. జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉద్యోగుల టీజీఈ జెఏసి నాయకత్వంలో దశలవారీ పోరాటంలో భాగంగా ఏప్రిల్ 17న మండల, జిల్లా కేంద్రాల్లో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరు ద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేశారు, తర్వాత తహశీల్దార్ ఈ సమస్యలన్నిటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, భూషణ్ రాజు, ఏం బాబురావు, రాఘవ, లుక్య, నీలం సైదారావు, కాజా మొహిద్దిన్, జీవన బాబు, రామకృష్ణ, సుధాకర్, నాగభూషణ్ రెడ్డి, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు త్రివేణి, సిఆర్పి శ్రీలత, సుభాషిని, గ్రామ కార్యదర్శి నాగేంద్ర రెడ్డి, నాగరాజు, స్రవంతి, నందిని, నాగేశ్వరరావు, రెడ్డి సాంబయ్య, రామకృష్ణ, గోపికృష్ణ, పుల్లయ్య, శంకర్, యాకోబు, పద్మజ, నరసింహారావు, సిహెచ్ నాగేశ్వరావు, సతీష్, వెంకటరమణయ్య, ఆర్ ఐ రవికుమార్, జిపిఓ లు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సూపరిడెంట్ శ్రీనివాసరావు, ఎండిఓ సీనియర్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.




## ఈ వేసవి సెలవులు 0 (సున్నా) బాల్యవివాహాలు

**– జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ వేసవి సెలవులను పిల్లలు ఆనందంగా ఆహ్లాదంగా గడపాలని ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత అన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలను శుక్రవారం కలెక్టరేట్ లో తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు చర్యలు , అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొందరు తల్లిదండ్రులు రకరకాల కారణాలతో తమ పిల్లలకు వివాహ వయసు కంటే ముందస్తు వివాహం చేయడానికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. బాలికా సాధికారత కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు అంగన్వాడీల ద్వారా నిరంతర నిఘ ,కౌమార బాలికలకు ఆరోగ్య విషయాలపట్ల అవగాహన కార్యక్రమాలు, భేటీ బచావో బేటి పడావో పథకం, సుకన్య సమృద్ధి యోజన తదితర కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. అయినప్పటికీ బాల్యవివాహాలు విషయం ఆందోళనకర కలిగిస్తుందని చట్టపరమైన నిషేధం ఉన్నప్పటికీ సామాజికంగా ఇంకా మార్పు రావాలని అన్నారు. ప్రతి ముగ్గురిలో కనీసం ఇద్దరు మహిళలు 10వ తరగతి కూడా పూర్తి చేయడం లేదని ఇది మహిళల అభివృద్ధి సామాజిక పురోగతికి పెద్ద అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వేసవి సెలవుల్లో 0 (సున్నా)బాల్య వివాహాలు నమోదు కావాలని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాలల సమస్యలు , బాల్య వివాహాలు గురించి చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు. బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో బాలికలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని వారు ఎంత చదివితే అంతవరకు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని అది కుటుంబం నుంచే మొదలుకావాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దాలని బాల్య వివాహం చేసి వారి జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేయడం బాధాకరమైన విషయం అని విచారం వ్యక్తం చేశారు. ముందస్తు వివాహం బాలికలకు శాపం లో మారుతుందని ఆరోగ్యపరంగా సామాజికంగా, కుటుంబ పరంగా మానసిక సమస్యలు గృహహింస అవగాహనలేమి అపరిపక్వత వలన జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూసి ప్రతి ఒక్క బాలిక ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, ఉమెన్ హబ్ బాధ్యులు సమరీన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చెక్కలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4వ, 6వ, 7వ డివిజన్లలో( టేకులపల్లి, ఖానాపురం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసు కుంటున్నామని అన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, డివిజన్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో స్తంభించిన రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ సేవలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోని ఆన్‌లైన్ సేవలు స్తంభించడంతో రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోయాయి. అధికారిక వెబ్‌సైట్ పనిచేయకపోవడంతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. భూముల కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్ అపాయింట్‌మెంట్‌లు, ఈ-స్టాంప్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ముఖ్యంగా ముందుగా స్లాట్ బుక్ చేసుకున్నవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా సర్వర్ డౌన్ అయినట్లు సమాచారం. సమస్యను పరిష్కరించేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు. సేవలు పునరుద్ధరించే వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలు వాయిదా పడే అవకాశం ఉంది. ప్రజలు అవసరం లేని రద్దీకి వెళ్లకుండా, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచిస్తున్నారు.

## వేసవి సెలవుల్లో "సున్నా బాల్య వివాహాలు" లక్ష్యం



రాథోడ్, ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 17 :: వేసవి సెలవులు పిల్లలు ఆనందంగా గడపాలని, ఈ కాలంలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడి) సేవా సంస్థ రూపొందించిన గోడ పత్రికలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు, అంగన్వాడీల ద్వారా నిఘా, కౌమార బాలికల ఆరోగ్యంపై శిక్షణలు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు తల్లిదండ్రులు వివాహ వయస్సుకు ముందే పిల్లలకు పెళ్లిళ్లు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. భేటీ బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ సమాజంలో మరింత మార్పు అవసరమని తెలిపారు.ప్రతి ముగ్గురిలో ఇద్దరు మహిళలు కనీసం 10వ తరగతి కూడా పూర్తి చేయకపోవడం మహిళల అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలపై సమాచారం ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో బాలికలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, వారు ఉన్నత విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బాల్య వివాహం బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ఆరోగ్య, సామాజిక, మానసిక సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉమెన్ హబ్ ప్రతినిధులు సమరీన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. "ఈ వేసవి సెలవులు సున్నా బాల్య వివాహాలు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి.

## ఎంపీ తేజస్వి సూర్య బహిరంగ క్షమాపణ చెప్పాలి

**. టీ యు ఎఫ్ మహిళ విభాగం అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి**



మంథని, ఏప్రిల్ -17, నేటి శుభోదయ:పార్లమెంటులో ఎంపి తేజస్వి సూర్య చేసిన వాక్యాలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన చేసిన వాక్యాలు వెంటనే వెనుకకు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అన్ని రకాలుగా వివక్షతకు గురి అవుతున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు పోరాడిన వారిని అవమానపరిచే విధంగా పార్లమెంట్ లో ఒక పార్లమెంట్ సభ్యుడు వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. విజ్ఞత కలిగిన వారు ఎవరు ఇలాంటి వ్యాఖ్యలు చేయరని ఈ అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి వనజారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు రామస్వామి, చందుపట్ల ప్రదీప్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిమాండ్ చేసారు.

## న్యాయమైన డిమాండ్ల సాధనకై ఉద్యోగుల పోరుబాట



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీజిఈజేఏసీ దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట టీజీఈజెఏసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఖమ్మం అర్బన్ మండల టిజిఈ జెఏసి చైర్మన్ బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియ జేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రెండవ పిఆర్సి నివేదిక తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డ్స్ వెంటనే మంజూరు చేయాలని అపరిష్కృత సమస్యల సాధనకై మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిజిఈ జెఏసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్ టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న జిల్లా కోశాధికారి వల్లం కొండా రాంబాబు, కిషోర్, కే సాంబమూర్తి టీఎస్ యుటిఎఫ్ నాయకులు, ,టి పి టి ఎఫ్ మండల నాయకులు భాస్కర్, పి ఆర్ టి యు మండల నాయకులు రెబ శ్రీనివాస్, ఎస్ జి పి ఈ టి నాయకులు సుధాకర్ మరియు టీఎన్జీవోస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారు తెలియజేశారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**పార్లమెంట్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన**

**రాష్ట్ర విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం**

**ప్లకార్డులు చేతబట్టి కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నినాదాలు చేసిన రామసహాయం**




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై ద్వేషపూరితంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పార్లమెంట్ వద్ద తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడటాన్ని భారత్- పాకిస్తాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ బలిదానాలకు కాంగ్రెస్సే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా వెనక్కు తీసుకోవాలని, ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవమానపరచడమే అని అన్నారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పట్ల ద్వేషాన్ని వెళ్ళగక్కారని, పార్లమెంటు రికార్డుల్లో ఈ వ్యాఖ్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ " బిజెపి క్షమాపణలు చెప్పాలి", " తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు

**విద్యార్థిని పెండ్యాల శ్రీనిధిని సన్మానించిన విహెచ్పి, ఉపాధ్యాయ సంఘం నాయకులు**



మంథని, ఏప్రిల్-17, నేటి శుభోదయ:చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తుఉంటుందని, ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కర్రు సురేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రఖండ అధ్యక్షుడు రావుల సతీష్ లు అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పెండ్యాల శ్రీనిధి ని మంథని విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మంథని ప్రాంత విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మార్కులనే కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శ్రీనిధి లాంటి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు ప్రముఖ పాత్ర పోషించారని వారిని కూడా అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులు పట్టుదల, ప్రణాళికతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. శ్రీనిధి ప్రపంచస్థాయి పోటీతత్వాన్ని అలవరచుకోని విజయం సాధించాలని ఆకాంక్షించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు దొంతుల కుమార్, కృష్ణారెడ్డి, కేశవులు, విహెచ్పి సత్సంగ్ ప్రముఖు కొమురవెల్లి హరీష్ గుప్తా, ధర్మ జాగరణ సమితి నాయకుడు కనుకుంట్ల స్వామి. విహెచ్పి నాయకులు మాదాడి నరేందర్ రెడ్డి, కజ్జపు శ్యామ్, గుండా శ్రీనివాస్, కొమురవెల్లి తిరుపతి లలో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరేడ్మెట్‌లో హిందూ సమ్మేళనానికి శంఖారావం

**ఏప్రిల్ 25న మూడుగుల్ల వద్ద ఘనంగా నిర్వహణ..**



నేరెడ్ మెట్, ఏప్రిల్ 17:మల్కాజిగిరి మండలం నేరేడ్ మెట్ ప్రాంతంలో హిందూ ఐక్యతను చాటిచెప్పే విధంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి సంబంధించి ఆహ్వాన కరపత్రాన్ని కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు. నేరేడ్ మేట్ శివాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ కరపత్రాన్ని విడుదల చేయగా, సభ్యులు కార్యక్రమ విజయవంతానికి కట్టుబడి పని చేయాలని సంకల్పించారు.ఈ నెల 25వ తేదీ శనివారం సాయంత్రం నేరేడ్మెట్ మూడుగుల్ల వద్ద జరగనున్న ఈ హిందూ సమ్మేళనం పట్ల స్థానిక ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. పాత నేరేడ్మెట్ బస్తి పరిధిలోని భగత్ సింగ్ నగర్, కేశవనగర్, న్యూ విద్యానగర్, సైనిక్ నగర్, దేవీనగర్, రామ్ బ్రహ్మ నగర్, బలరాం నగర్, సీతారాం నగర్, ఈస్ట్ శ్రీకృష్ణ నగర్, వెస్ట్ శ్రీకృష్ణ నగర్, శ్రీకృష్ణ నగర్, ఎల్బీనగర్, కృపా కాంప్లెక్స్, షిరిడి సాయి నగర్ తదితర కాలనీలలో నివసిస్తున్న హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సమ్మేళనంలో భాగంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, గోవింద నామాల పారాయణం, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదనంగా సంగీతం, కూచిపూడి, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయని పేర్కొన్నారు.హిందూ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రోత్సహించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కొత్త పెన్షన్ల కు పాలకవర్గం ఆమోదం సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క మీటింగ్ లో కీలక అంశాలు చర్చించడం ముఖ్యంగా... ఎవరికైతే పెన్షన్స్ రావడం లేదా ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్స్ వచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలియజేశారు అలాగే డ్రైనేజ్ సమస్యలు నిటి సరఫరా వినియోగం గురించి చర్చించినట్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని అభివృద్ధి పనుల చేయడం కోసం గురించి చర్చించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ తెలియజేశారు..

## ఖమ్మం ఐడీఓసీలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల భారీ నిరసన

**- పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టీజీఈజేఏసీ డిమాండ్**

**ఉద్యోగుల ఐక్యతకు ఖమ్మం వేదిక**

**ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం హెచ్చరిక**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**- ప్రధాన డిమాండ్లు ఇవే**

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్, ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని, న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఖమ్మంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగుల నుంచి వచ్చిన విశేష స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి సందేశమని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ కి టీజీఈజేఏసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు కొణిదెన శ్రీనివాస్,జెడ్. ఎస్. జైపాల్, సునీల్ రెడ్డి,మోదుగు వేలాద్రి, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె రంజాన్, కట్ట శేఖర్, రంగారావు, యలమద్ది వెంకటేశ్వర్లు, మేదరమట్ల సుబ్బయ్య, వేణు, వెంగళరావు, అలీ,పరిష పుల్లయ్య, యర్రా రమేష్,తాళ్లూరి శ్రీకాంత్, డాక్టర్ విజయ్ కుమార్, కోణార్,పెద్దినేని రాధాకృష్ణ,ప్రసాద్,గోపి, బిక్కు,రాజేష్, వెంకటేశ్వర్లు,కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు ఎంకన్న, అస్లాం ఖాన్, బిక్కు, వెంకటరమణ, కోడి లింగయ్య, రమణ యాదవ్, కృష్ణార్జున రావు,లలిత కుమారి, విజయ, మృదుల, రాధికా రెడ్డి,కోటపాటి రుక్మారావు, దిలీప్ కుమార్, శంకర్, విక్కిరాల శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రాహా-వీర్ పథకం క్రింద గోల్డెన్ అవర్‌లో సహాయం చేసిన వారికి 25 వేలు బహుమతి**

**- ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను సరిదిద్దడంతో ప్రమాదాలు తగ్గదల**

**- ఆర్టీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా రవాణాధికారి కార్యాలయంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఆర్టీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాహా-వీర్, పిఎం రాహత్ అనే రెండు కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించిన వారికి రాహా-వీర్ పథకం క్రింద 25 వేలు ప్రోత్సాహకంగా అందజేస్తామని తెలిపారు. పీఎం రాహత్ పథకం క్రింద ప్రమాద బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తామని వివరించారు.ఈ పథకాలు గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగించేందుకు తీసుకొచ్చినవని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం మన రక్షణ కోసమేనని, వాటిని తప్పించుకోవాలని ప్రయత్నించడం సరికాదని సూచించారు. కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో టాప్ 30 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దినట్లు తెలిపారు. దీని వల్ల ప్రమాదాలు తగ్గి ఈ ఏడాది 15 మంది ప్రాణనష్టం తగ్గిందని అన్నారు. మరిన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగించి వాహనాలను గుర్తించి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పునరావృతంగా నిబంధనలు ఉల్లంఘించే వారి లైసెన్సులు రద్దు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లా రోడ్డు భద్రతలో అగ్రగామిగా నిలవాలని, ప్రమాదాలు జరగకుండా అందరూ కృషి చేయాలని సూచించారు.నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ఎన్నో ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలను చూస్తున్నప్పటికీ ఇంకా నిర్లక్ష్యం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి తమను తాము రక్షించుకోవాలని, ఒకరి ప్రాణ నష్టం కుటుంబానికి, తమకు ఎంతో పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ అంటే ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడం అని భావించాలన్నారు. వాహనదారులు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించడం తప్పనిసరి అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులు కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం కఠినంగా నిబంధనలు అమలు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్, డాక్టర్లచే డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలను పరిశీలించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండటం రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకమని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్, మేయర్ లు కేఎంసి డిఆర్ఎఫ్ టీమ్ సిబ్బందికి హెల్మెట్లు ప్రధానం, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో ఉత్తమ డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్టీఓ జె.ఎన్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ఏఎంవిఐలు జి. దినేష్, జి. సుమలత, ఆర్టీఏ మెంబర్ జి. వెంకన్న, కౌన్సిలర్లు, వాహనదారులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



## చిన్న చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయి

**ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి: ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (నేటి శుభోదయ),ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏరైవ్ - ఎలైవ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "ఏరైవ్ - ఎలైవ్" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు. ఇల్లందు సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో ఇల్లందు లోని అయిత ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మందికి పైగా స్థానికులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు,ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని,కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని అలాంటి సంఘటనల వల్ల కుటుంబాల కు తీరని నష్టం కలుగుతుందని అన్నారు.ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు,సుదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే,ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం తో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కృతజ్ఞతలు

**పార్లమెంట్‌లో చారిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యమైన మల్కాజ్‌గిరి ప్రజాప్రతినిధులు....**



మల్కాజిగిరి, ఏప్రిల్ 17:మహిళలకు మూడొంతుల (33 శాతం) రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక సవరణ ద్వారా బిల్లును ఆమోదించిన కేంద్ర ప్రభుత్వానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం మహిళల సాధికారతకు కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్‌కు మద్దతు తెలిపే క్రమంలో ఎంపీ ఆహ్వానం మేరకు ఢిల్లీకి వెళ్లిన మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజాప్రతినిధులు, ఆయన నివాసంలో నిర్వహించిన చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్‌లో జరిగిన ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో కీలక మలుపు తిప్పే ఈ నిర్ణయానికి సజీవ సాక్షులుగా నిలవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి ఇది కొత్త దారిని చూపుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మౌలాలి మాజీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, క్యానం రాజలక్ష్మి, మీనా ఉపేందర్ రెడ్డి, కొంతం దీపిక, ఆకుల శ్రీవాణి, నర్మద, విజయలక్ష్మి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

## సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో పాల్గొన్న 108 సిబ్బంది




మంథని, ఏప్రిల్-17,నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంథనిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రోడ్డు భద్రత ప్రచారం సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొని రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ క్లుప్తంగా వివరించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తలకు గాయాలు వెన్నెముక గాయాలు వివిధ రకాల ఫ్రాక్చర్లు సంభవించినప్పుడు అవలంబించాల్సిన మేనేజ్మెంట్ పద్ధతుల గురించి అంబులెన్స్ లో వినియోగిస్తున్న వివిధ రకాల వైద్య పరికరాల గురించి పోలీస్ శాఖకు, ఆస్పత్రి వైద్య సిబ్బందికి, ఎన్జీవోస్ వాలంటీర్లకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్,పైలట్ హబీబ్ లు, మంథని పోలీస్ సిబ్బంది, డయల్ 100 బ్లూ కోర్ట్ టీం , సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావ్య , పారామెడికల్, నర్సింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత తాగునీటి చలివేంద్రం ప్రారంభం




నేరెడ్ మెట్, ఏప్రిల్ 17:మల్కాజ్‌గిరి పరిధిలో తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యగా త్రిముల్ఘెరీ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ పోలీసు కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఏసీపీ జి. శంకర్ రాజు ప్రారంభించారు.ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులకు వేసవి కాలంలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే ఈ కాలంలో ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ చలివేంద్ర ఏర్పాటుకు ఎంవీ ఆటోమొబైల్స్, హైజీన్ ఆక్వా సొల్యూషన్స్ సంస్థలు సహకరించాయి. వారి సామాజిక సేవాభావానికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హైజీన్ ఆక్వా సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధి శ్రీహరి, ఎంవీ ఆటోమొబైల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రజాహిత కార్యక్రమాల అమలులో భాగస్వామ్యం కావడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే తపనతో ముందుకు వస్తున్న సంస్థలను అధికారులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## ఖమ్మం ఐడీఓసీలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల భారీ నిరసన

**- పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : టీజీఈజేఏసీ డిమాండ్**

**- ఉద్యోగుల ఐక్యతకు ఖమ్మం వేదిక**

**- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.పి ఆర్ పి ఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా పి ఆర్ టి యు జిల్లా కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన భారీ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య, జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2024 ఏప్రిల్ నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు, వారు ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి, వారి భద్రతకు భరోసా కల్పించాలని, జాప్యం లేకుండా పెన్షనర్స్ కు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పి ఆర్ సి ను వెంటనే ప్రకటించి పెండింగ్ లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య, జిల్లా కన్వీనర్ వైవి, పి. కొండలరావు, కొత్త శ్రీనివాసరావు, జి ఎస్ నారాయణ టీ .జయమ్మ, కొండా వెంకటేశ్వర్లు, నల్లమోతు ఉపేందర్, చల్లా శ్రీనివాసరావు, ఎం సీతారామయ్య, జి .వీరయ్య, తిరుపతిరావు, డి. రామారావు, నాగేంద్రప్రసాద్, వి. జగన్ మోహన్ రావు, డి వి ఎన్ ప్రసాద్, బి కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, బి. వెంకటేశ్వరరావు, దండా గురవయ్య, పి.సీతారామారావు, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ కార్మికులకు పదివేల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

**60 సం'లు నిండిన భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించి పింఛన్ అందించాలి**

**సిఐటియు మండల కన్వీనర్ పి.జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 17:శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా పి.జగన్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని, 11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని దిన్ని రద్దు చేసి ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు దదయ్యాల అశోక్, బండి గణేష్, నర్సింహా, బత్తుల శ్రీనివాస్, యాదయ్య, కిషన్, సత్తయ్య, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.దాటిన భవన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలి,60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పి.జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా పి.జగన్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6వేల కోట్ల రూపాయలను వెంటనే వెల్ఫేర్ బోర్డు కు జమ చేయాలని,11 రకాల సంక్షేమ ఫలాలను కార్మికులకు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని దిన్ని రద్దు చేసి ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు.సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు దదయ్యాల అశోక్, బండి గణేష్, నర్సింహా, బత్తుల శ్రీనివాస్, యాదయ్య, కిషన్, సత్తయ్య, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి.**
**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్.**
**మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, నేటి శుభోదయ), ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా కొత్తగూడెం ఆర్డీవో కి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యల ను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు,నేటికి పెండింగ్లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు.2026 జూన్ 2వ తేదీనాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్య కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోట రవికుమార్ అధ్యక్షులు టీజీటిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా; ఎం అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :బి. గన్యా నాయక్ వైస్ ప్రెసిడెంట్ టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా; ఎమ్ ఎ రాజు అధ్యక్షులు టిజిటిఏ ఖమ్మం జిల్లా; భద్ర నాయక్ అధ్యక్షులు టీజీ ఆర్ ఎస్ఎ భద్రాద్రి జిల్లా; హాసన్ ఖాన్ తాసిల్దార్ రిటైర్డ్; జె నారాయణరావు తాసిల్దార్ రిటైర్డ్ ;బి లక్ష్మణ్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ టి జి ఆర్ ఎస్ ఎ. భద్రాద్రి;. శ్రీమతి తిరుమల నయాబ్ తాసిల్దార్; బుల్లి బాబ సీనియర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ని జూన్ 2లోపు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే.రామారావు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 17(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు,కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసి) సమరశంఖం పూరించింది.జిల్లాలోని అన్ని మండల,డివిజన్,జిల్లా కేంద్రాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.2వ పి.ఆర్.సి (పిఆర్సి) కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ, వెంటనే నివేదికను తెప్పించి 51శాతం ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.కొత్త ఈ హెచ్ ఎస్(ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి.ఉద్యోగులు,పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి.ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలి.ముఖ్యంగా 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల,పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని,ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి చేస్తోంది.లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించబడుతుందని




తెలియజేశారు.తదనంతరం టీజీ ఈ జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డా కే రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి,మహేందర్ రెడ్డి,ప్రవీణ్,గోపాల్ నాయక్, పూర్ణచందర్,శాంతి శ్రీ,సైదమ్మ, రాకేష్, యశ్వంత్, అనిత, అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, జీవన్, కృష్ణారెడ్డి, జగన్మోహన్, రాఘవేందర్, శేఖర్ రెడ్డి,పాండు, యాదగిరి ,రాములు, రాజు,బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య,లక్ష్మయ్య, డేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

**కేశపాక రామచందర్ మాదిగ**



నేరెడ్ మెట్, ఏప్రిల్ 17:మాదిగలకు జనాభా ప్రాతిపదికన కనీసం 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశపాగ రాంచందర్ మాదిగ డిమాండ్ చేశారు.మేడ్చల్ జిల్లా నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగల జనాభా పది నుంచి పదకొండు శాతం మధ్యలో ఉన్నట్లు వెల్లడైందన్నారు. పూర్తి స్థాయి పారదర్శక సర్వే నిర్వహిస్తే ఈ శాతం మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు తగినవి కావని, మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.మాదిగ జాతి హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంగ ప్రణయ్ మాదిగ, కోరపాక అంజి మాదిగ, వినయ్, మనోహర్, ఎల్ల సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణన్ ఆశయాలు సాధిద్దాం

**సీనియర్ ఉద్యమ కారుడు మహ్మద్ ఆఫ్జాల్ ఖాన్**




శామీర్ పేట, ఏప్రిల్ 17:శామీర్‌పేట్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ వర్ధంతి సందర్భంగా మహ్మద్ అఫ్జల్ ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గౌరవంగా భావించాలన్నారు. ఆయన ఆశయాలను అనుసరించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి. నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, రహీం, భాను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై అవమానకర వ్యాఖ్యల ను ఖండించిన జిల్లా ఆర్ టి ఏ సభ్యులు బిమిడి జైపాల్ రెడ్డి



శామీర్ పేట ఏప్రిల్ 17:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల బీజేపీ నాయకులు చేస్తున్న అవమానకర వ్యాఖ్యలను జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సాధన కోసం ప్రజలు చేసిన పోరాటాలు, ప్రాణత్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం సరైంది కాదన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ నేతల ప్రవర్తన ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని పేర్కొన్నారు. తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం నీచమైన చర్యగా అభివర్ణించారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్3 ప్రకారం తెలంగాణ ఏర్పడిందని, దానిని అవమానించడం రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని స్పష్టం చేశారు.తెలంగాణ ఏర్పాటుకు మద్దతు తెలిపిన సుష్మ స్వరాజ్‌ను ప్రజలు "చిన్నమ్మ"గా గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యమాల విలువను తక్కువ చేసి మాట్లాడే వారిని ప్రజలు సహించరని హెచ్చరించారు. బీజేపీ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్. మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములుకు వినతిపత్రం సమర్పణ**




రాజేంద్రనగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి.అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి.ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు.దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి,సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగిందన్నారు.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు.జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు తపస్ రాజేంద్రనగర్ శాఖ అధ్యక్షులు మదగని బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ,కోశాధికారి అనిల్,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్,తపస్ సభ్యులు షాలిని, పివిఎన్ఆర్ టియువి రాజేంద్రనగర్ అధ్యక్షులు టి.శోభన్ బాబు,ప్రధాన కార్యదర్శి ఎండి ఖాదర్,ఉపాధ్యక్షులు ఎన్.నాగేందర్,వివిధ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మగ్బూల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఉన్న ముస్తఫా నగర్ యు పిహెచ్ సి నందు శుక్రవారం జరిగిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రారంభించారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ నివారణకు సంబందించినది కావున ఈ ప్రాముఖ్యతని ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది .ఆ ప్రకారమే మన ఏరియాలో ఉన్నటువంటి 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా యుపిహెచ్ సి నందు వ్యాక్సిన్ వేసుకునేలా చూసుకొనగలరని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రమేష్, సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.మన యు పిహెచ్ సి పరిధిలో బాలికలని సంబంధిత ఆశ కార్యకర్తలు తీసుకొని రావడం జరిగింది.

## గోల్డెన్ అవర్‌లో ప్రాణ రక్షణకు ప్రోత్సాహం

**బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి రూ.25 వేల పారితోషకం: మంత్రి పొన్నం ప్రభాకర్**



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17:రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లో బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ.25 వేల పారితోషకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నట్లు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలోని నాగోల్ ఆర్టీవో కార్యాలయంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్లే అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రాణ నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు జీవితాంతం అచేతనంగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదాలు కుటుంబాలను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ట్రాఫిక్ నియమాలు పాటించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ కార్యక్రమాలు ఫలిస్తాయని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ చేపట్టామని, ప్రతి వారం ఒక అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ వారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని పోలీసు, రవాణా, ఆదాయ తదితర శాఖల



సమన్వయంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా రోజుకు వందల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నివారణ చర్యలు చేపడుతున్నామని వివరించారు.విద్యార్థుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంచి, వారి ద్వారా తల్లిదండ్రులకు కూడా తెలియజేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## "గోల్డెన్ అవర్"లో వైద్య సహాయం అందించి ప్రాణాలు కాపాడుదాం

**: అడిషనల్ డీసీపీ అడ్మిన్**




వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం తాటిపూడి గ్రామం లోఅరైవ్ అలైవ్ కార్యక్రమం శుక్రవారం తాటిపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఎస్పి అడ్మిన్ రామానుజంజీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి "గోల్డెన్ అవర్"లో సరైన వైద్య సహాయం అందిస్తే బాధితుడి ప్రాణాన్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా "గోల్డెన్ అవర్రెస్పాన్స్"శిక్షణాకార్యక్రమాన్ని వైరామండలం,తాటిపుడిగ్రామంలోనిర్వహించిన ఈ కార్యక్రమానికిముఖ్యఅతిగా హాజరైన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం వంటి అత్యవసర సమయాల్లో బాధితుడికి దగ్గరగా ఉన్నవారు వెంటనే స్పందించి వైద్య సహాయం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. అలా ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు నిలిపిన వారిని "రాహ్ వీర్‌లు'గా గుర్తించి 25 వేల రూపాయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తోందన్నారు.అదేవిదంగా ప్రమాదాలు జరిగినచోటు కురక్షించేందుకు వెళ్లే రహావీర్లకు కేసులు ఎదుర్కోవాల్సిన భయం లేదని స్పష్టం చేశారు. రహావీర్లకు ప్రత్యేకమైన గుర్తింపుఉంటుందన్నారు. పోలీసు, ఇతర శాఖలునుంచి ఎలాంటి కేసులు ఉండవన్నారు. ప్రమాద సమయాల్లో ఆకస్మికంగా వచ్చే గుండెపోటు వచ్చినప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోతే, సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని, ఇది ఛాతీపై ఒత్తిడి కలిగించడం ద్వారా రక్త ప్రసరణను




కృత్రిమంగా పునరుద్ధరించే అత్యవసర ప్రక్రియని, సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశాలు పెరుగుతాయన్నారు.ఈసందర్భంగా సీపీఆర్ ప్రథమ చికిత్స, అత్యవసర కాల్స్, పీఎం రహత్, నగదు ప్రోత్సాహం, సామాజిక బాధ్యత, గోల్డెన్ అవర్ రెస్పాన్స్ సమయం గురించి శిక్షణ, అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, ఎస్సై రామారావు, పీహెచ్‌సీ డాక్టర్లు పాల్గొన్నారు.

## 20వ వార్డులో మెగా హెల్త్ క్యాంప్

**పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ**



వైరా, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో విజయవంతంగా ఉచిత హెల్త్ క్యాంప్ 20 వ వార్డ్ లో ఎస్టి కాలనీ, గవర్నమెంట్ స్కూల్ నందు శుక్రవారం ఎస్బిఐ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా డి సి సి మెడికల్ హెల్త్ విభాగం సెల్ ఛైర్మెన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎస్బిఐ ఫౌండేషన్ రాంకీ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి అవకాశాన్ని 20 వ వార్డ్ ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిభిరంలో ఉచితంగా షుగర్ పరీక్షలు, బిపి, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో 20 వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు వంకడోత్ బిక్యా,తేజావత్ నాగేశ్వరరావు,యడ్ల



పృథ్వీరాజు , రాజు , కృష్ణ , మాజీ కౌన్సిలర్ లక్ష్మిబాయ్, నాగమణి ,ఆశ వర్కర్ నవీన స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.మెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం విజయభూషణ్ ,స్టాఫ్ నర్స్ పి .ప్రియాంక ,నాగంయొయాహి ,ఫార్మసిస్ట్ అర్పిత, డ్రైవర్ ఉపేందర్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఖేడ్ నియోజకవర్గ ఉద్యోగస్తులు

**– పి ఆర్ సి అమలు చేయాలి, పెండింగ్ డిఎ లు విడుదల చేయాలి.**

**– ఉద్యోగులకు హెల్త్ స్కీం అమలు చేయాలి.**



నారాయణఖేడ్ ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి:ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ౧+జుజీూజ పిలుపుమేరకు ౧+జుజీూజ ఛైర్మెన్ మహమ్మద్ జావీద్ అలీ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఉద్యోగులందరూ శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. సిర్గాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమంలో (టి ఎన్ జి ఓ) నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి : మొహమ్మద్ మిస్కిన్, పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా:ప్రధాన కార్యదర్శి జె.రాజు, జిల్లా జాయింట్ కార్యదర్శి:బాలు, జిల్లా ఈసీ మెంబర్ జనార్దన్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలని, పెండింగ్ డి ఎ లను మరియు పెండింగ్ బిల్లులను ఒకే విడతలో విడుదల చేయాలని మరియు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారంగా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## అగ్నిప్రమాదం పై తక్షణమే స్పందించిన కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు



వైరా, నేటి శుభోదయ ::: 20 వ వార్డ్ లో మేరీ ఇమ్మాక్యులేట్ స్కూల్ దగ్గర ఒక చెట్టుకు మంటలు అంటుకొని అటు కరెంటు తీగలకు ఇటు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారటంతో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ వరలక్ష్మి ,వెంటనే కరెంటు డిపార్ట్మెంట్, ఫైర్ స్టేషన్ మున్సిపల్ కమీషనర్ వారిని సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ,లైన్ ఇన్స్పెక్టర్ జార్జ్ , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ కే వీరభద్రం, ఫైర్ సిబ్బంది టి అప్పారావు, పి రాంబాబు, ఎన్ ప్రకాశరావు మున్సిపల్ కమిషనర్ గురులింగం పాల్గొన్నారు. వెంటనే స్పందించిన ఫైర్ డిపార్ట్మెంట్ కరెంటు డిపార్ట్మెంట్ మున్సిపల్ సిబ్బందికి కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మికి ధన్యవాదాలు తెలియచేశారు.



## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి కి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

**– దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి**

**– న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి: రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం భోజన విరామ సమయంలో నారాయణఖేడ్ నియోజకవర్గ మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు, నారాయణఖేడ్ తహసీల్దార్ హసీనా బేగం, తపస్ రాష్ట్ర బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు చంద్రకాంత్, వినయ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రతన్, కిరణ్, జగదీశ్, ఉదయ్ కుమార్, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ మీద తీర్పు ఇచ్చిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 17(నేటి శుభోదయ):మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ మీద తీర్పు ఇచ్చిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ తీసుకోలేదని,ఎఫ్ టిఎల్ లెవెల్ కూడా నిర్ధారించలేదని పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.తాము ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కోసం దరఖాస్తు చేశామన్నారు,పిటిషనర్ లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది.దీంతో ప్రస్తుతానికి ఈ పిటిషన్ డిస్పోస్ చేస్తున్నామని,ఒకవేళ భవిష్యత్తులో ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తే తమను ఆశ్రయించాలని కార్తీక్ రెడ్డిని సూచించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అని ఆయన తెలిపారు.

## ఆటో డ్రైవర్ల కోసం వాటర్ కూలర్ అందజేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17,( నేటి శుభోదయ),భద్రాచలం రామాలయానికి వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న బ్రిడ్జి సెంటర్ ఆటో స్టాండ్ డ్రైవర్ల కోసం చిన్న అరుణాచలం క్షేత్రం తరపున వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు. సుమారు 14,500/- విలువైన వాటర్ కూలర్‌ను శ్రీ అరుణాచలేశ్వర ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శివ నాగ స్వామి అందజేశారు. ఆటో డ్రైవర్లకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే చిన్న అరుణాచలం తరపున సహాయం అందిస్తామని శివ నాగ స్వామి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేముల రవి, మహేష్, మణికుమార్, అరుణసేవా గణం కార్యదర్శి దామెర్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి



సదాశివపేట ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరంబిక శివయోగి శివాచార్య శ్రీ శ్రీ గిరి శేషాద్రి మఠం పీఠాధిపతి, ముఖ్య వక్తగా శ్రీమతి భార్గవి కళ్యాణి,



వక్తగా శ్రీ బొల్లి నర్సింలు మెదక్ విభాగ సహకార్యవా, వెల్టూర్ గ్రామ ప్రజలు, సదాశివపేట హిందూ సంఘాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ , సంఘం సభ్యులు. అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కమిటీ ఎన్నిక

**– డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాల్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి గ్రామంలోని కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు నగరంలోని కొత్తా నాగయ్య, కొరిన్ని రామయ్య ప్రాంగణం నందు శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ మహాసభ జరిగింది. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ ఎన్నికయ్యారు. డివిజన్ ఫ్యాక్షన్ కమిటీ సభ్యులుగా దొడ్డపనేని కృష్ణార్జునరావు, వింజం నాగభూషణం, వజ్జా రామారావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, బొంతు సమత, భూక్యా వీరభద్రం, కిలారు శ్రీనివాసరావు, కొంగర సుధాకర్ ఎన్నికైనారు. డివిజన్ కమిటీ సభ్యులుగా కొప్పుల కృష్ణయ్య, చింతనిప్పు నరసింహారావు, చెరుకుమల్లి రాధా, గుడ్ల వెంకటేశ్వరరావు, భుక్యా లక్ష్మణ్, జి.సత్యనారాయణ రెడ్డి, సకినాల శ్రీను, ముళ్ల ఏకాంబరం, శీలం వెంకటరెడ్డి, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి రామారావు, సంక్రాంతి పురుషోత్తం, అజ్మీర శోభన్ నాయక్, వెంకటాచారి ఎన్నికైనారు. మహాసభ ప్రారంభ సూచికగా కొత్త సీతారామయ్య రైతు సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భుక్యా వీరభద్రం, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలు తప్పనిసరి

**- ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి.**



సదాశివపేట ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో సదాశివపేటలోని ప్రవేట్ ఆసుపత్రీ సాయిరాం హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. హాస్పటల్లో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని ఆస్పత్రిలోని డాక్టర్లకు, సిబ్బందికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి మున్నాఫ్, తయాబ్, నవీన్ కుమార్, హైమద్, రవీందర్, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా, జోగిపేట సబ్ జైల్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించిన ఎం. శ్రీనివాస్, ఐజిపి అడిషనల్ డిసిపి క్రైమ్స్



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి: జోగిపేట సబ్ జైల్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను ఐజీ ఎం.శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. విదేశీయులు అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ట్రాన్సిట్ హోంను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నిర్మాణ పనులు నాణ్యతగా, సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భనలో



ఐజీ వెంట సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, డీసీపీ కృష్ణ చైతన్య, డిఎస్పీ సత్తయ్య గౌడ్, జోగిపేట ఇన్స్పెక్టర్స్ అనిల్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం వృధా చేస్తున్న అధికార పార్టీ మంత్రి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు



రాజేంద్రనగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి చౌరస్తా నుండి శాస్త్రి పురం,వటేపల్లి,ఫలక్ నామ వెళ్లే రహదారి పై ఓవర్ బ్రిడ్జిని స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆగ మేఘాల మీద వచ్చి ఆర్భాటంగా ఫ్లై ఓవర్ ని ఓపెనింగ్ రిబ్బన్ కట్ చేయడం జరిగింది.స్థానిక ప్రజలు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చినటువంటి నాయకులు రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే అందరూ మాట్లాడడానికి పక్కనే బహిరంగ స్టేజి సభ ఏర్పాటు కోసం టెంట్ వేసి పూల తోరణాలు కట్టి కుర్చీలు వేసి ప్రజా సొమ్మును వృధా చేసి మైకు ఏర్పాటు చేయడం జరిగింది.స్థానికంగా ఉండేటువంటి ఇతర నాయకులు కూడా స్థానిక సమస్యల మీద,కార్మికుల సమస్యల మీద రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి బహిరంగ సభలో వినతి పత్రాలు ఇవ్వాలని అనుకోవడం జరిగింది.కానీ మంత్రి పక్కనే సభ ఏర్పాటు చేసినటువంటి స్థలానికి రాకుండానే స్థానిక ఎమ్మెల్యే,మంత్రి ఫ్లైఓవర్ మీద వాహనాలు ఎక్కిపోయి.తిరిగి వెళ్లిపోవడం చాలా బాధాకరమైన విషయం,స్థానిక ప్రజలు మా సమస్యల మీద ఇతర సమస్యల మీద రాష్ట్ర మంత్రిలను కలుసుకొని చెప్పుదామనుకున్నా ఆశలన్నీ అడియాశలు అయ్యాయి.ఇలాంటి ప్రజాధనం వృధా చేసేటటువంటి కార్యక్రమాలు ఇంకెప్పుడు కూడా పెట్టుకోకూడదు అని చెప్పేసి హెచ్చరిస్తున్నాము.

## (రాగి అంబలి)పంపిణీ చేసిన ఎంఏ,అజీజ్ మాజీ ఉపసర్పంచ్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**




నేటి శుభోదయం: తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజిత్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు,మాజీ సర్పంచ్ టి సత్యనారాయణ గౌడ్, ఎస్ విజయ్ కుమార్ ఎండి,యూసుఫ్, గ్రామయువకులు సిహెచ్ రాము, ఏ.అంజి, రాఘవేందర్,షఫీ, ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న అటవీ, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17,( నేటి శుభోదయ) ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి అసైన్డ్ భూముల అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అసైన్డ్ భూములపై అక్రమ ఆక్రమణలను కఠినంగా అరికట్టాలని, ఎక్కడైనా అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూముల రికార్డులను సక్రమంగా నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు .సర్వే నెంబర్ వారీగా ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను తక్షణమే అందజేయాలని సూచించారు. భూముల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, ఆక్రమణల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఆక్రమణకు గురైన భూములపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరే ఇతర ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అటవీ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన అన్ని అంశాలలో నిర్లక్ష్యం లేకుండా, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు

# బిజేపి దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని చూస్తుంది

**- చిన్న రాష్ట్రాల అస్తిత్వానికి పెద్ద ప్రమాదం**

**- సామ్రాజ్యవాదానికి మద్దతు ఇస్తున్న మోడీ**

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు**

**- రైతాంగ హక్కుల పరిరక్షణకు సమరశీల ఉద్యమాలు**




వైరా, నేటి శుభోదయ ::: భారత దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చేందుకు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చిందని, 2026 జనగణన లెక్కల తర్వాత చేయాల్సిన డీలిమిటేషన్ ను హడావిడిగా చేయడంలో బీజేపీ కుట్ర కోణం దాగుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి గ్రామంలోని కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు నగరంలో కొత్తా నాగయ్య, కొరిన్ని రామయ్య ప్రాంగణం నందు తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా కొత్త సీతారామయ్య రైతు సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం కొప్పుల కృష్ణయ్య, దుగ్గి కృష్ణ, మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ హిందూ రాజ్యం, వన్ ఎలక్షన్-వన్ నేషన్, డీలిమిటేషన్ మొదలగు ప్రమాదకర చర్యలకు బిజెపి ప్రభుత్వం చెపట్టిందని, దక్షిణాది రాష్ట్రాల ప్రాముఖ్యతను తగ్గించి రాజకీయంగా లబ్ది పొందాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అసమానతలను పెంచే విధంగా వ్యవహరిస్తోందని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో డీలిమిటేషన్ బిల్లును తెచ్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను, డీలిమిటేషన్ బిల్లు కోసం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధాలు చేస్తున్న అమెరికాకు మోడీ మద్దతు ఇస్తున్నారని, చమురు నిల్వల దోపిడీ కోసం ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తున్నా మోడీ నోరు మెదపడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్, యూరియా అమ్మకం యాప్ తెచ్చినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా పోరాటాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడంతో బ్యాంకుల కుల వేధింపులు పెరిగిపోతున్నాయని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 21 ఏళ్లు గడుస్తున్న నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గు చేటు అని, వెంటనే సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి, నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపైన, రైతాంగ హక్కుల పరిరక్షణకు, రైతులు, వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయని, మెక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు క్వింటాకు 600 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని చెప్పారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతకు న్యాయం జరగాలంటే పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయంలో విదేశీ సంస్థల పెత్తనం, ప్రైవేట్ విద్యుత్ సంస్థల ఆధిపత్యం పెరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, కౌన్సిలర్లు నల్లమోతు శైలజ, కిన్నెర కృష్ణ, ఏరువ నరసింహారావు, మాచర్ల నాగభూషణం, కొత్త వెంకటేశ్వరరావు, అమర్లపూడి మరియమ్మ, కొత్త నాగేశ్వరరావు, అబ్బూరి సైదులు, కొత్త రమణ, దామినేని మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.



# అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి ఆది నారాయణ**

**టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 17, (నేటి శుభోదయ),రుద్రంపూర్‌లోని ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రహదారులు ప్రమాదాల నివారణ పోలీస్ డిపార్ట్మెంట్ టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ ఎన్. ఆదినారాయణ కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని, ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. . మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించ కపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలని అన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. అర్రైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి.ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రహదారి భద్రతను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ బాధ్యతగా భావించి సహకరించాలి.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్పీ ఎన్. ఆది నారాయణ కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు, 2 టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు వన్ టౌన్ సిఐ కరుణాకర్ త్రీటౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి వీటీసీ మేనేజర్ లక్ష్మణ్ ఎమ్మార్వో నాగరాజు ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్ టూ టౌన్ ఎస్ఐ మనీషా ఎంపీడీవో సుభాషిని గవర్నమెంట్ డాక్టర్లు 19వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ స్వప్న రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ గౌతమ్ పూర్ సర్పంచ్ కళ్యాణి ధన్బాద్ సర్పంచ్ జ్యోతి జర్నలిస్టులు అధికారులు ఆటో డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, అప్రెంటిస్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా పఠనంలో గణనీయమైన పురోగతి**


**- ఉపాధ్యాయుల కృషి ఫలితం 29 వేల మంది విద్యార్థులకు పఠన నైపుణ్యాలు**

**- ఇండిపెండెన్స్ డే నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి**

**చదవడం, అర్థం చేసుకోవడం, ప్రవాహంగా మాట్లాడడం కీలకం**

**- ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన “ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్” కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన “ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. “ఎవ్రీ చైల్డ్ రీడ్స్” కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12-13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో “ఎవ్రీ చైల్డ్ రీడ్స్” వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్‌గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస పత్రాలను కలెక్టర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
జనరల్ న్యూస్
శనివారం - 18 - ఏప్రిల్ - 2026

## శాస్త్రిపురం-ఫలక్ నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి)ని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 27(నేటి శుభోదయ):ప్రజల దశాబ్దాలకల నెరవేరుస్తూ,శాస్త్రిపురం-ఫలక్ నుమా రైల్వే లైన్ వద్ద రూ.71.00 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన గ్రేడ్ సెపరేటర్ (ఆర్ఓబి)ను ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విశిష్ట అతిథులుగా



పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడం వల్ల శాస్త్రిపురం,ఫలక్ నుమా,చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయని పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యత అని,నిర్ణీత సమయంలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసినందుకు అధికారులను అభినందించారు.ఈ ప్రారంభోత్సవ వేడుకకు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువత,పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరయ్యారు.నాయకులు రిబ్బన్ కట్ చేసి,బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వానికి,మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ విభాగాల అధికారులు,భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తలకొండపల్లి లో హిందూ సమ్మేళన కరపత్రం విడుదల

**-రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ 100 సంవత్సరాల సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ**




నేటిశుభోదయ:తలకొండపల్లి : .రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో 25- 4- 2026 శనివారం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం యొక్క కరపత్రం "హిందూ సమ్మేళన" ఉత్సవ సమితి అధ్యక్షులు దుర్గాపురం పాండు, విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ హిందూ సంఘటన కొరకు నిర్వహించ తలపెట్టిన ఈ యొక్క గొప్ప కార్యక్రమంనికి అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవాహ బొమ్మనమైన ఆంజనేయులు,కడ్తాల్ ఖండ కార్యవాహ నూకం శివ,మరియు ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కటికల మధు యాదవ్,పుట్ట నాగరాజు,కార్యదర్శి కటికల శ్రీశైలం యాదవ్,కోశాధికారి ఈసారి బాలకృష్ణ అలాగే గ్రామ పెద్దలు భాజపా మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్,జిల్లా నాయకులు బక్కి కుమార్, నీలకంఠం పాండు,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,ఉత్సవ సమితి సభ్యులు హరికాంత్,ఈసారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపాన్ని తీర్చడానికి మంచినీటి బోరు వేయించిన ఏడో వార్డు పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి



సదాశివపేట ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :వేసవి తాపాన్ని, తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని సదాశివపేటలోని సిద్దాపురం ఏడవ వార్డు పాత దొడ్డిఅనిత విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ నిధులతో స్థానిక వార్డు సభ్యులు డాక్టర్లు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో మంచినీటి కష్టాలు తీర్చడానికి బోర్డును ప్రారంభించారు. ఈ పనులను వార్డు సభ్యులతో కలిసి ఎండాకాలంలో మంచినీటి కొరత రాకుండా పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి తీసుకున్న ఈ చర్య పట్ల అక్కడి ప్రజలు పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు

# మొక్కజొన్న రైతులలో ఇబ్బంది

**పెట్టకండి : దొండపాటి రమేష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న ధాన్యం కొనుగోలు రైతులను ఇబ్బంది పెట్టొద్దని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొణిజర్ల మండలం మాజీ జడ్ పి టి సి సభ్యులు దొండపాటి రమేష్ ప్రభుత్వ అధికారులు విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న ధాన్యం కాటాలేసి ట్రాన్స్పోర్ట్ చేయడంలో నిర్లక్ష్యం చేయకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆలస్యం చేయకుండా కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

## నేడు మహేశ్వరం పోలీస్ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయ సంఘం అవగాహన సదస్సు




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. శనివారం ఉదయం 10 గంటలకు మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం ఆదేశానుసారం మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారుల చే మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం మరియు అనుబంధ సంఘాల సభ్యులందరికీ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క సదస్సులో మహేశ్వరం గ్రామ దుకాణదారుల ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరడమైనది మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ప్రచార కార్యదర్శి షేక్ హాజీ బాబా

# నిర్మాణ రంగ కార్మికుల కూలీ రేట్లు పెంపు

**- మేడే నుండి అమల్లోకి**

**- అన్ని పక్షాల అంగీకారంతో వివాదం పరిష్కారం**

**- మే 1, 2026 నుండి కొత్త రేట్లు అమలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సుతారి, మేస్త్రీలు సహా సహాయ కార్మికుల కూలీ రేట్ల పెంపు విషయమై గత 13.04.2026న కార్మిక శాఖ కార్యాలయంలో సంయుక్త సమావేశం జరిగింది. ఉప కార్మిక కమిషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై 17.04.2026న అందరూ సంతకాలు చేశారు.

### - నేపథ్యం ఏమిటంటే

గత కొద్దిరోజులుగా ఒక ఇండిపెండెంట్ సుతారీ కూలీల యూనియన్ కూలీ రేట్లు పెంచాలని కరపత్రాలు పంచి, అపార్ట్‌మెంట్లు, వ్యక్తిగత నిర్మాణ స్థలాల్లో జోక్యం చేసుకుని పనులకు అంతరాయం కలిగించింది. దీంతో క్రెడాయి చాప్టర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ కి, కార్మిక శాఖకు ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.సమావేశంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఇండిపెండెంట్, ఐఎన్టియుసి, ఐఎఫ్టియు,టియుసి(ఐ) తదితర ఏడు యూనియన్ల ప్రతినిధులు, కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్న ఇండిపెండెంట్ సుతారీ కూలీల యూనియన్ ప్రతినిధులు, క్రెడాయి చాప్టర్ ఖమ్మం, ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### - సమాన పనికి సమాన వేతనం

సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ముఖ్యమైన అంశాన్ని స్పష్టం చేశారు. ఆడకూలీకి, మగకూలీకి వేతనంలో వ్యత్యాసం ఉంచడం రాజ్యాంగ విరుద్ధం. సమాన పనికి సమాన వేతనం అనేది రాజ్యాంగం చట్టం కల్పించిన హక్కు. కాబట్టి ఇకపై ఆడ మగ తేడా లేకుండా ఒకే వేతనం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీనికి అందరూ అంగీకారం తెలిపారు.

### - చర్చలు. వివిధ డిమాండ్లు

ఇండిపెండెంట్ సుతారీ కూలీల యూనియన్ వారు మేస్త్రీ కూలీని రూ 950 నుండి రూ 1,400కు, మగ కూలీని రూ 670 నుండి రూ 950కు, ఆడ కూలీని రూ 650 నుండి రూ 900కు పెంచాలని డిమాండ్ చేశారు.వివిధ గుర్తింపు పొందిన యూనియన్లు మేస్త్రీ కూలీని రూ 950 నుండి రూ 1,150కు, సహాయ కార్మికుల కూలీని రూ 670 నుండి రూ 800కు పెంచాలని అభిప్రాయపడ్డారు.

### - తుది నిర్ణయం

సుదీర్ఘ చర్చల అనంతరం బిల్డర్స్ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు అందరూ ముక్తకంఠంతో తుది నిర్ణయాన్ని డిప్యూటీ కమిషనర్‌కు అప్పగించారు. దీంతో ప్రస్తుత ధరలకు అనుగుణంగా 10 శాతం పెంపు నిర్ణయించారు. వర్గం గత రేటు కొత్త రేటు మేస్త్రీ, సుతారి రూ 950 రూ 1,050 సహాయ కార్మికులు (ఆడ/మగ) రూ 670, రూ 735. ఈ సవరించిన రేట్లు మే 1, 2026 (మేడే) నుండి అమల్లోకి వస్తాయని, 31 మార్చి 2028 వరకు అమల్లో ఉంటాయని నిర్ణయించారు.

### - అదనపు నిర్ణయాలు

ప్రతి కార్మికుడు కూలీకి తగ్గట్లుగా రోజుకు 8 గంటలు పని చేయాలని, ప్రతి కార్మికుడు కార్మిక శాఖ జారీ చేసిన బిఓసిడబ్లూ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, లేని వారికి వెంటనే నమోదు చేయించేలా యాజమాన్యాలు సహాయపడాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.

### - సమస్య పరిష్కారమైంది సమావేశంలో తీసుకున్న నిర్ణయాలన్నీ మినిట్స్‌లో రికార్డు చేయబడ్డాయి.

13.04.2026న జరిగిన సమావేశానికి హాజరైన అన్ని యూనియన్ల ప్రతినిధులు, క్రెడాయి చాప్టర్ ఖమ్మం మరియు ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు 17.04.2026న మినిట్స్‌పై సంతకాలు చేశారు. నిర్మాణ రంగ కార్మికుల కూలీ రేట్ల వివాదం సత్వరంగా, సఫలంగా పరిష్కారమైంది. ప్రతి సమస్యనూ చర్చల ద్వారా పరిష్కరించు కోవచ్చని ఈ సమావేశం మరోసారి నిరూపించింది. కె. విజయభాస్కర్ రెడ్డి, ఉప కార్మిక కమిషనర్, ఖమ్మం ఈ వివాదం సత్వర పరిష్కారానికి నిరంతరం సహకరించిన అన్ని కార్మిక సంఘాల నాయకులకు, క్రెడాయి చాప్టర్ ఖమ్మం ప్రతినిధులకు, ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులందరికీ కార్మిక శాఖ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎండల్లో బయటకు రావద్దు నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహ



(నేటిశుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు సర్పంచ్ దేశపాగ నరసింహ సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు.! ఎండ దెబ్బ ప్రమాదకరమని పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ పేర్కొన్నారు..

## రేషన్ బియ్యం దందా సాగిస్తున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి దుర్విని యోగానికి పాల్పడుతున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, బయట రాష్ట్రాలకు తరలిస్తుండటంతో ఖమ్మం జిల్లాలో 13 కేసులు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో రెండు కేసుల్లో ప్రధాన నిందుతుడుగా వున్న ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరి జగదీష్ పై శుక్రవారం పీడీ యాక్ట్ అమలు చేసి హైదరాబాద్ చంచలగూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందన్నారు. దీర్ఘకాలికంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, తరచూ పట్టుబడటంతో పీడీ యాక్ట్‌ను నమోదు చేసినట్లు తెలిపారు. పేదల కడుపు కొట్టే రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు




నారాయణఖేడ్ ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి:పెద్ద శంకరంపేట్‌మండలం శివాయిపల్లి, కట్టెల వెంకటాపూర్ గ్రామాలకు చెందిన పలువురు మాజీ మంత్రి హరీష్ రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో వారు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి శివాయిపల్లి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన చిల్కముక్కు మల్లేషం, వార్డు సభ్యుడు దండు నర్సింలు, చంద్రయ్య, బేతయ్య, ప్రవీణ్,రత్నయ్య, రాములుతో పాటు కట్టెల వెంకటాపూర్ కు చెందిన బీజెపి నాయకులు భాను తో పటు పలువురు టీఆర్ఎస్ లో చేరారు. వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు సురేష్ గౌడ్,, బోండ్ల దత్తు, సుభాష్, అంజయ్య, శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## రాష్ట్ర బీజేపీ తేజస్వీ మాటలను సమర్థించటం సిగ్గుచేటు కేఎల్ఆర్

**బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలి:కిచ్చెన్న**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలకు బేషరత్తుగా ఆపార్టీ క్షమాపణలు చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి డిమాండ్ చేశారు. సుధీర్ఘ పోరాటానికి నాటి సోనియమ్మ మద్దతు తెలిపితేనే విభజన సాధ్యమైందన్నారు. అవగాహన లేని మాటలపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం స్పందించాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖకు కేంద్రం, స్పీకర్ స్పందించాలని కిచ్చెన్న కోరారు.ఆరు దశాబ్దాల పోరాటాన్ని తక్కువ చేసి మాట్లాడటంపై తెలంగాణ యావత్ సమాజం ఆగ్రహిస్తోందని కేఎల్ఆర్ అన్నారు.తేజస్వీ సూర్య వ్యాఖ్యలను సమర్థించటం సిగ్గు చేటని కాషాయ పార్టీకి లక్ష్మారెడ్డి కిచ్చెన్న సూచించారు. మహిళా బిల్లుతోపాటు మరో రెండు బిల్లుల వెనుక బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. అన్యాయమైన బిల్లులను కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడ్డుకుంటుందన్నారు.

## సంబంధిత అధికారుల కాలువ నీళ్లపై దృష్టి సాధించి కరెంట్ పోల్,వేలాడుతున్న వైర్లని మరమ్మత్తులు చేయాలని పాదయాత్ర

**ఎస్.వెంకటేష్**



రాజేంద్రనగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గ కాటేదాన్ డివిజన్ పరిధిలో నేతాజీ నగర్ ప్రాథమిక పాటలలో ప్రహరీ లోపల విద్యుత్ అధికారులు విచ్చల విడిగా దేనికి ఉపయోగకారంగా లేకుండా విద్యుత్ స్తంభాలు వేసి వదిలేశారు.పాఠశాల విద్యార్థులు పిటి సమయంలో ఆడుకుంటూ స్తంభాలను డికొని గాయాలపాలవతున్నారు.ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పాటించుకోవటంలేదు అదే విధంగా శ్రీరామ్ నగర్,వెంకటేశ్వర కాలనీ,నేతాజీ నగర్ కాలనీలో ఎక్కడ చూసినా మురికి నీరు రోడ్ల పై పారుతూ నడవడానికి వీలులేకుండా దుర్వాసన వెదజల్లుతూ పక్కనే ప్రాథమిక పాఠశాల ఉన్న,ప్రైవేట్ స్కూల్ లు ఉన్న ఎన్నో ఏళ్ల నుండి ఏరులై పారుతున్న మురికి నీరుని బాగు చేయాలన్న సోయి లేకుండా స్థానిక నాయకులు ఉన్నారు.అదే విధంగా ఎన్నో ఏళ్లనాటి దాదాపుగా 20 సంవత్సరాల ముందు ఇల్లు లేని సమయం వేసిన కరెంట్ స్తంభాలు ఇపుడు ఇళ్ళ మధ్యలోనుండి వేర్లు వేలాడుతూ ఇళ్ళకితాకేవిధంగా ఉన్నాయి.ఎవరైనా ఇల్లు కట్టుకుందాం అంటే కరెంట్ వేర్లు తాకుతాయి అన్న భయంతో ఎన్నో సార్లు విద్యుత్ సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారుల కాలువ నీళ్లపై దృష్టి సాధించి కరెంట్ పోల్,వేలాడుతున్న వైర్లని మరమ్మత్తు చేసి స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అదే విధంగా వాటర్ వర్క్ ఉన్నత అధికారులు మురికి నీరు రోడ్ల పై పారకుండా అధికారులు దీనిపై దృష్ట సాధించి చుట్టుపక్కల ఉన్న పాఠశాల విద్యార్థులకు అదే విధంగా పాదచారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.అదే విధంగా నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఐ మాక్స్ వీధి దీపాలు రాక కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పహారిగోడ దూకి అక్కడి నల్లలు పైప్ లైన్ లను ధ్వంసం చేసి ఆసంగిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు అని తెలియజేశారు.ఆ సందర్శించిన వారిలో డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్,కొంపల్లి జగదీష్,వెంకటరమణ,అశోక్ కుమార్,అనిల్,మల్లేష్ యాదవ్,సింహాచలం,రిషి,స్థానిక మహిళలు పాల్గొన్నారు..

## ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" ఐదవ రోజు కార్యక్రమాలు

**గోల్డెన్ అవర్, ప్రమాద సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాలు ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం సురక్షిత ప్రయాణం చేద్దాం**

**: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్" ఐదవ రోజు (ఏప్రిల్-17) గోల్డెన్ అవర్ ప్రాధాన్యత, ప్రమాద సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్స వంటి అంశాలపై మెడికల్ సిబ్బందితో కలిసి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని అన్నారు. సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాలు, కళాబృందాల ద్వారా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించినప్పుడే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. అలాగే పరిమిత వేగంతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని కోరారు."అరైవ్ అలైవ్" ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం, బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం వంటి చర్యలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ విధంగా ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి "రహ్ వీర్" పథకం కింద నగదు బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, ప్రథమ చికిత్స, సిపిఆర్ వంటి అంశాలపై మెడికల్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా. రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్నందున జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తల వద్ద ఓ.ఆర్.ఎస్. కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ స్థాయిలో తమ సహకారాన్ని అందిస్తున్నారు.వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మధ్యాహ్న సమయంలో( ఉదయం 11 - 3 గంటల సమయం లో)బయటకు వెళ్లకుండా ఉండాలి.తగినంత నీరు ( 2 - 4 లీటర్లు) తరచూగా తాగాలి.మజ్జిగ నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి. తేలికపాటి వదులైన బట్టలు ధరించాలి. వేడిలో ఎక్కువగా శ్రమ చేయకూడదు. పిల్లలు వృద్ధులు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.వడదెబ్బ లక్షణాలను వివరించారు. తలనొప్పి తల తిరగడం వాంతులు అలసట శరీర ఉష్ణోగ్రత పెరగడం చర్మం ఎండిపోయి వేడిగా మారడం అపస్మారక మూర్ఛ గందరగోళం అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తలకు గుడ్డ లేదా టోపీ వేసుకోవాలి, ఓ.ఆర్.ఎస్. కలిపిన నీరు వెంట తీసుకెళ్లాలి, నీడలో విరామాలు తీసుకోవాలి, ఎండలో ఎక్కువ సేపు ఉండకూడదు. తగిన జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బను నివారించవచ్చు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

**ఎస్ఐ లవ కుమార్**






నేటి శుభోదయ ::: సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై లవ కుమార్ అన్నారు .రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచులు ప్రజాప్రతినిధులతో వాహనదారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తప్పకుండా ఉంచుకోవాలని చెప్పారు. కండిషన్లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి సర్పంచులు ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు

**మల్టీ జోన్ వన్ ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



కొత్తగూడెం, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రత గురించి దమ్మపేట మండల పరిధిలో వినాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్- వన్ ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించి ఆటో డ్రైవర్లకు,లారీ డ్రైవర్లకు,ఇతర వాహనదారులకు కంటి పరీక్షలు చేయించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత,హెల్మెట్ పై అవగాహన గురించి పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి దమ్మపేట పోలీసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి సహకారంతో 10 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరిగింది. గిరిజన గ్రామమైన కొండరెడ్లు నివసించే పూసుకుంట గ్రామానికి చెందిన 20 మంది యువకులకు ఐజీపి,ఎస్పీ,కలెక్టర్ హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యత గల పౌరులుగా మెలగాలని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి అక్కడ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు ప్రథమ చికిత్స అందేలా సహాయం చేయాలని తెలిపారు. గోల్డెన్ అవర్ లో వారికి ప్రథమ చికిత్స అందించి సహాయం చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తూ క్రమశిక్షణతో మెలిగే వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి,దమ్ము పేట పోలీస్ సిబ్బంది,దమ్మపేట మండల వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ సెక్రెటరీలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్స్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు,ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని కాకతీయ హై స్కూల్‌కు శిక్ష అవార్డ్స్ 2025-26లో సౌత్ జోనల్ అవార్డు




మంథని,ఏప్రిల్-17,నేటి శుభోదయ: కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను శిక్ష అవార్డ్స్‌లో సౌత్ జోనల్ విన్నర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు లభించింది. ఎల్ కె జి నుండి ఐదవ తరగతి వరకు లీడ్ గ్రూప్ నిర్వహిస్తున్న కరికులం ప్రోగ్రాం భాగంగా ఈ అవార్డు ఇవ్వబడింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నోవోటేల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన శిక్ష అవార్డ్స్ కార్యక్రమంలో లీడ్ కోఆర్డినేటర్ పావని రెడ్డి, ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా లీడ్ గ్రూప్ సిఈఓ సుమిత్ మాట్లాడుతూ ప్రతి మంచి పాఠశాల వెనుక మంచి విద్యావేత్త ఉంటాడని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మంథని వంటి ప్రాంతంలో కూడా విద్యార్థులను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, డైరెక్టర్లు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పావని రెడ్డి, ప్రదీప్ రెడ్డిని అభినందించారు.

## నెక్నాపూర్ స్ట్రీట్ వెండర్స్ నీ ఆదుకోవాలని కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి వినతి

**: వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి.**



రాజేంద్ర నగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):మణికొండ డివిజన్ నెక్నాపూర్ డివిజన్ సంబంధించిన స్ట్రీట్ వెండర్స్ నీ ఆదుకోవాలని నార్సింగి సర్కిల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిను కలవడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు.స్ట్రీట్ వెండర్స్ వ్యాపారం చేసుకునే చెత్త వేయకుండా,రోడ్ల పైన ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సర్కిల్ కమిషనర్ కు సహకరిస్తూ సర్కిల్ వారు నిర్దేశించిన స్థలంలోనే చెత్త కూరగాయలు వ్యర్థాలను వేసే విధంగా తగిన జాగ్రత్తలు చూసుకుంటూ పర్మినెంట్ ప్లేస్ కాకుండా ఉదయం వ్యాపారం చేసుకుని రాత్రికి తమ తోపుడు బండ్లను తీసుకొని వెళ్లే విధంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు.అలాగే వారాంతపు సంతలు జరిగే స్థలాన్ని పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి,బి రవి కాంత్ రెడ్డి,సి బీరప్ప,జై సిద్ధప్ప వేణు కుమార్,శివకుమార్,స్ట్రీట్ వెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మీది నిర్ణయం మీ చేతుల్లోనే

**ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా వృత్తిని ఎంచుకోవాలి: కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17:మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా విద్యార్థినులు తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునే దిశగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. చదువుతో పాటు వ్యక్తిగత ఆసక్తులు, అభిరుచులను పరిగణనలోకి తీసుకుని వృత్తిని ఎంపిక చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.శుక్రవారం నాగోలులోని బాలానగర్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, ఆహార నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ సమయానికి పౌష్టికాహారం అందించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. వసతి గృహంలో అందుతున్న బోధనపై ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థినులతో ప్రత్యక్షంగా ముచ్చటించిన కలెక్టర్, చదువుతో పాటు క్రీడలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ప్రతి రంగంలోనూ రాణించాలని ప్రోత్సహించారు. ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలంటే బిడియాన్ని విడిచిపెట్టి తమకు తెలిసిన విషయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం అత్యవసరమని



పేర్కొంటూ, స్మార్ట్‌గా పని చేయడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాల వినియోగంతో చిత్రకళ, అంతర్జాల రూపకల్పన, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు.మంచి అలవాట్లు, విషయ పరిజ్ఞానం వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయని, పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రపంచ పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ మను చౌదరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో రాజేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కాంతమ్మ, తహసిల్దార్ పూల్ సింగ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు స్కూటీలు,అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో గల తన నివాసం వద్ద ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాజేంద్రనగర్ మండలానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంక్షేమ ఫలాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.దివ్యాంగులకు భరోసా నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు,డిజిటల్ రిపోర్టింగ్ కోసం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదలు,దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,లబ్ధిదారులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చైత్ర బహుళ అమావాస్య సందర్బంగా గోదాణా వితరణ కార్యక్రమం



ఖమ్మం , నేటి శుభోదయ : శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో చైత్ర మాస బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగర పెద్దలు, మార్కెట్ సంబందించిన (దాల్, మొక్కజొన్నలు, మిర్చి) వివిధ వ్యాపారులు, గోభక్తులు, గో దాణా వితరణ శీలురు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారంతో ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని ఆయా గోశాలలకు రూ.71,000/-ల విలువగల గోదాణాను ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.49,000/-, టేకులపల్లి గోశాల వారికి రూ.18,000/-, త్రీ టౌన్ ప్రాంతం లోని శ్రీ రంగనాయకుల గుట్ట, వీర బ్రహ్మేంద్ర స్వామి గోశాల, శ్రీ గుంటుమల్లన్న స్వామి గోశాల, శ్రీ శృంగేరి శారద పీఠం గోశాల ల వార్లకు రూ.4,000/-ల విలువగల దాణా, గ్రాసంను దాతల, సభ్యుల పక్షాన గోశాలల యాజమాన్యం వారికి వితరణ చేయడం జరిగింది. ఓం శ్రీకృష్ణ గోశాలకు విచ్చేసిన కొందరు రాజస్థాన్ కు చెందిన మార్బుల్ వ్యాపారులు ప్రతి నెల గోశాలలకు సేవా సమితి సభ్యులు చేస్తున్న గోసేవకు అభినందనలు తెలుపుతూ, మేము ఏ ప్రాంతం లోని వారము అయిన ఆయా గోశాల అభివృద్ధికి కృషిచేసే వారందరకు మా వంతుకూడా సేవలు చేస్తామని తెలుపుతూ, సేవా సమితి సభ్యులను కీర్తించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం శ్రీనివాస్, జూలకంటి సంతోష్ దాతలు జల్లేపల్లి శ్రీరామ్ రావు, పెనుగొండ ఉమా శంకర్, గ్రందే సురేష్ కుమార్ దంపతులు, వంగవీటి శ్రీనివాసరావు దంపతులు,రాజస్థాన్ వ్యాపారులు అజిత్ చౌదరి, బవర్ గుజార్, సునీల్ బాస్టియా లతో పాటు గోశాల భాద్యులు కేసా హనుమంతరావు, టేకులపల్లి గోశాల ఆరుట్ల శ్రీనివాస చార్యులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## నేరేడ్మెట్‌లో సంచలనం తాళం వేసిన ఇంట్లో కుళ్లిన శవం వెలికితీత

నేరెడ్ మెట్, ఏప్రిల్ 17:నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేకే కాలనీలో సంచలన ఘటన వెలుగుచూసింది. తాళం వేసి నెలలుగా మూసివేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని శవం బయటపడటంతో స్థానికంగా కలకలం రేగింది.స్థానికుల వివరాల ప్రకారం, ఆ ఇంట్లో గతంలో ఒక వ్యక్తి కిరాయికి నివసించేవాడు. అయితే మూడు నెలలుగా ఇంటికి తాళం వేసి ఉండటంతో పాటు అద్దె కూడా చెల్లించకపోవడంతో ఇంటి యజమానికి అనుమానం కలిగింది. ఈ క్రమంలో యజమాని వచ్చి తాళం విరగదీసి లోపలికి వెళ్లగా, కిచెన్ బండ కింద గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది.శవం పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉండటంతో మృతుడు పురుషుడా లేదా మహిళా అన్నది స్పష్టంగా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలిసిన వెంటనే నేరేడ్మెట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవాన్ని శవ పరీక్ష కోసం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## బాల్యవివాహాలను అంతం చేద్దాం

**- ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం.**

**బాల్య వివాహలకు వ్యతిరేకంగా గోడ పత్రిక ఆవిష్కరణ.**

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (నేటి శుభోదయ),ఎయిడ్ సంస్థ వారి ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యంతో బాల్య వివాహాల నిర్మూలనకై గోడ పత్రికను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నిర్మూలనకై అందరూ నడుం బిగించాలని బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా అని, బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం, అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిరంతరం శ్రమించాలని విద్యాచందన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 19 అక్షయ తృతీయ సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆమె చాంబర్లో ఆవిష్కరించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు . చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని జిల్లా సంక్షేమ అధికారిని ఆఫీసర్ స్వర్ణలత లెనినా తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సమ్మక్క డిపిఎం, నర్మద డీపీఎం, అనురాధ ఏపిఎం ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ మోహన్ , మాన్సింగ్,జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పసుమర్తి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 36 డివిజన్ ట్రంకు రోడ్డు లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు శుక్రవారం హెచ్ పివి వ్యాక్సిన్ (గర్భసంచి క్యాన్సర్ రాకుండా) 14 సంవత్సరాల పిల్లలకు ఇస్తున్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన పిల్లలకు ఈ వ్యాక్సిన్ ను వేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి శ్రీ, డాక్టర్ వి నిహారిక, డిస్టిక్ వ్యాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ సి హెచ్ రమణ, సూపర్వైజర్స్ జడ్ జైపాల్, బి సరోజినీ దేవి, ఏఎన్ ఎం లు సంధ్య, శారద, శిరీష, తదితరులు పాల్గొన్నారు కావున ఎక్కువ సంఖ్యలో పిల్లలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రభంజనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో తమ అసాధారణ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో పాఠశాల పేరును మారుమోగించారు. ఈ నెల 6 నుండి 13వ తేదీ వరకు జరిగిన అండర్-14 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పతకాలతో తిరిగి రావడంతో పాఠశాలలో సందడి నెలకొంది. చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో విద్యార్థులు శ్యామ్, జశ్వంత్ సాయి, జాసిక్ తమ కృషి, పట్టుదలతో ఆడి ద్వితీయ స్థానాన్ని (రన్నరప్) కైవసం చేసుకున్నారు. టచ్ రగ్బీ విభాగంలో శశాంక్, హృతిక్ చంద్ర, మహిదర్, శ్రీకర్, సాత్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కేవలం పుస్తక పఠనమే కాకుండా, క్రీడలు కూడా ఒక అంతర్భాగం కావాలి. చదువు మేధస్సును పెంచితే, క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల"క్రీడల్లో గెలుపోటముల కంటే పట్టుదలతో పోరాడటం ముఖ్యం. నేడు జాతీయ స్థాయిలో రాణించిన ఈ విద్యార్థులు రేపు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, కోచ్‌లు పాల్గొని విద్యార్థులను

## దళితరత్న అవార్డు గ్రహీత బచ్చల రాజులు సన్మానించిన బిజెపి శ్రేణులు:వై శ్రీధర్



రాజేంద్రనగర్,ఏప్రిల్17(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న అవార్డులు ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ 120 డివిజన్ కు చెందిన బచ్చల రాజు దళిత సంఘాలకు విశేష సేవలు అందించినందుకు గాను దళితరత్న అవార్డు ప్రకటించి సత్కరించడం జరిగింది.సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారం అందజేయడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో రాజును సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గోశామహల్ గోల్కొండ ప్రబరి వై.శ్రీధర్,డి యాదగిరి,సీనియర్ నాయకుడు గుడిసె యాదయ్య,డివిజన్ ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ.వేణు గోపాల్,మంత్రి శేఖర్,భాస్కర్ యాదవ్,శేషి, పెంటయ్య,గాయనేశ్వర్, సతీష్,జంగయ్య,రాములు,రాజు,బై మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలింపులో విద్యార్థి సంఘం నేత

### ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ పై కేసు నమోదు..

### ఆకాష్ సోదరుడు సంతోష్ చేత నిర్వాకం. ఇతర రాష్ట్రాలకు రేషన్ తరలిస్తున్న వైనం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 17: విద్యార్థులకు సన్న బియ్యం సక్రమంగా అందడం లేదని.. నూకలు వస్తున్నాయని అరిచి గోల చేసే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పై అక్రమ రేషన్ బియ్యం తరలింపు కేసు నమోదయింది. తన పేరున ఉన్న బొలెరో వాహనాన్ని అతని సోదరుడు వాడుతున్నట్లు గుర్తించిన ఎస్వోటీ పోలీసులు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేసిన సంఘటన జిల్లేడు చౌదరిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పేరిట ఉన్న బొలెరో వాహనం నంబర్ టీజీ 07వి 4847 లో డ్రైవర్ పాత్లావత్ సంతోష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు గ్రామస్తుల వద్ద కొనుగోలు చేసి వాటిని మహారాష్ట్రలు విక్రయించేందుకు తరలిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. 40 కేజీల రేషన్ బియ్యం 56 సంచులు మొత్తం ఇసోటి పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. అదేవిధంగా వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులైన ఉన్నాయని పోలీసులు ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీసులు ఈ అక్రమ బియ్యాన్ని వెంటనే సిస్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. బొలెరో గూడ్స్ వాహనం డ్రైవర్ సంతోష్ ఆకాష్ నాయక్ కు సోదరుడు. అయితే విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా తరలింపు



కేసులో చిక్కుకోవడంతో సంచలనం రేకర్తిస్తుంది. విద్యార్థుల హక్కుల కోసం, ఇతర ప్రజాప్రయోజనాల కోసం పోరాడే ఆకాష్ నాయక్ ఇలా రేషన్ బియ్యం అక్రమంగా తరలించే కేసులో బుక్ కావడంతో సంచలనం సృష్టిస్తోంది. పోలీసులు ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటినుండి తరలిస్తున్నారు దీని వెనుక ఎవరెవరు ఉన్నారు అనేక కారణాలతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు..

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### – ఉద్యోగుల భారీ ర్యాలీ – తహసిల్దార్ కు వినతి పత్రం





వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు టీజీజేఏసీ వైరా ఆధ్వర్యంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో మండల తహసీల్దార్ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం మండల తహసీల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.టీజీజేఏసీ బాధ్యులు మాట్లాడుతూ రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులనువిడుదలచేయాలని,ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయని కాబట్టి ఏకమొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే విడుదలచేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని,అందరికీ ఆరోగ్య కార్డులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాలని,కొత్త ఈ హెచ్ ఎస్ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే 1వ తేది నుండి వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ఓపిసి ను పునరుద్ధరణ చేయాలని,01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం ఓ పి సి ను అమలు చేయాలని కోరారు.




పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో టీజీఈ జేఏసీ నాయకులు , పెనుగొండ ఉపేందర్ రావ్ పి శరత్ బాబు చల్లా కృష్ణారావు, మాచర్ల జయశంకర్, సూర్య ప్రకాష్ రావు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,పి భాస్కరరావు , ఎ. సుధాకర్,, ప్రకాశం, ఆకుల నాగేశ్వరరావు, విజయ్ కుమార్ ,బోసు బాబు, కరుణాకర్ , పి బాలాజీ, తన్నీరు ప్రవీణ్ కుమార్, జూనియర్ లెక్చరర్స్, సుధాకర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, రిజిస్టర్ ఆఫీస్ డిపార్ట్మెంట్ సాయికృష్ణ, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సుధారాణి, ఏటిఓ ప్రసన్నకుమార్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తూ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం అనేది సాధారణంగా ఏర్పడినది కాదని, ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం మరియు అమరుల త్యాగాల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. అలాంటి చరిత్రను అవమానించడం అనేది తెలంగాణ ప్రజల గౌరవాన్ని అవమానించడం వంటిదేనని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మియాపూర్ కాంగ్రెస్ నాయకులు,యువనేత యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..“తెలంగాణ ఆత్మగౌరవం పై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. మా రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాల్సిందే” అని హెచ్చరించారు.అలాగే, తెలంగాణ సాధనకు దారితీసిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ సేవలను గుర్తు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే పార్టీ ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెల్జాల్,పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణకు ప్రముఖులకు ఆహ్వానం

### –వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమని రాఘవేందర్ గౌడ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమని రాఘవేందర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో తేదీ 19-4-26 ఆదివారం రోజు 11:00 గంటలకు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ప్రముఖులను ఆహ్వానించడం జరిగింది.మొదటగా కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి,భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూల వీరేందర్ గౌడ్,ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డికి,తెలంగాణ కాంగ్రెస్ టాస్క్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి, పిసి సిసభ్యులు శ్రీనివాస్ గౌడ్ లకు పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణకు రావాలని కరపత్రాన్ని అందజేసిన వెల్జాల్ గౌడ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుమణి లచ్చయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు అయిల మల్లేష్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# చలించండి.. సమస్యలపై చర్చించండి

### లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం..

### తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ..

### 10వ రోజు సమ్మెలో మోకాళ్ళ మీద నిల్చుని నిరసన

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 17: సమస్యలు ఉన్నాయి.. తీర్చమని కోరుతున్నాం.. పది రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాం.. ఇకనైనా చర్చలకు పిలవండి.. చలించండి.. లేకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తాం.. అంటూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు. షాద్ నగర్ డివిజన్ కమిటీ చైర్మన్ కావలి ఆంజనేయులు యాదవ్, కన్వీనర్ పటేల్ ప్రభాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పదవరోజు మోకాళ్ళ మీద నిల్చొని ఆందోళన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తమను చర్చలకు పిలిచినా రాలేదని అబద్దం చెప్తుందని, తమను ఎవరు చర్చలకు పిలవలేదని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ప్రభుత్వం గానీ, యాజమాన్యం గాని చర్చలకు పిలిస్తే పాల్గొని తమ సమస్యలను వారికి విన్నవించుకుంటామని స్పష్టం చేశారు. ఇలాగే మొండిగా వ్యవహరిస్తే సమ్మెను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు.

### ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్య

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తమ సమస్యలపై చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. తమ సమస్యలపై ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందించిన నాయకులకు ఈ మేరకు ఆయన హామీ ఇచ్చారు.

ప్రభుత్వం ఎవరికీ అన్యాయం చేయదని, కొంత ఆలస్యం జరిగినప్పటికీ కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## మేడిపల్లి ఫార్మా భూముల వివాదం

## బిఆర్ఎస్ యువ నేత బంటి సహా పలువురు అరెస్ట్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్17:)యాచారం మండలం మేడిపల్లి ఫార్మా భూముల అంశం నేపథ్యంలో బిఆర్ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)తో పాటు పలువురు ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మాట్లాడుతూ తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి తక్షణమే సాక్షాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. “మేము అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నాము. లేకపోతే 45 రోజుల్లోపు నిరూపించాలి. అది చేయలేకపోతే 46వ రోజున మీరు అవినీతిగా సంపాదించి మీ బినామీల పేర్లపై ఉన్న భూములను మేము దున్నుతాం” అని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉప సర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య, పోతర్ల అంబయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, నాగిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ నడికుడి రమేష్, మహేశ్వరం వార్డు సభ్యులు అవులకాడి శ్రీశైలం, షేక్ హాజం, మాజీ పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, దుద్దు క్రిష్ణ, మిద్దింటి సిద్దు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రి ప్రైమరీ పాఠశాలలో నమోదును పెంచండి

### – ప్రి ప్రైమరీ పాఠశాలల ఇన్స్ట్రక్టర్ల సమావేశంలో

### జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా సైన్స్ మ్యూజియం ఆవరణలో ఉన్న సెమినార్ హాల్లో ప్రి ప్రైమరీ పాఠశాలల ఇన్స్ట్రక్టర్లకు, ఆయా పాఠశాలల్లో నమోదైన బాల బాలికల కోసం యూనిఫామ్స్ ని జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని అందజేశారు. ఈ యూనిఫామ్ తో పాటు ఎనిమిది అంశాలతో కూడిన వివిధ రకాల వస్తువుల కిట్ ను కూడా ఆమె వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్ట్రక్టర్లను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ ప్రి ప్రైమరీ పాఠశాలలో నమోదయ్యే ప్రతి చిన్నారికి ఎనిమిది అంశాలతో కూడిన కిట్టును అందజేస్తున్నామని తెలిపారు.ప్రతి ప్రి ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్, ఆయాలను నియమించామని, అదే విధంగా చిన్నారులకు అవసరమైన యూనిఫామ్, షూ, సాక్స్, బెల్ట్, స్టేషనరీ కిట్, డ్రాయింగ్ బుక్, కలర్ క్రేయాన్స్, స్లేట్ తదితర అంశాలను అంద జేయడంతో పాటు వారికి అవసరమైన ప్లే మెటీరియల్, ఫర్నిచర్లను ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉంచామని, చక్కటి బోధన అభ్యసన ప్రక్రియల ద్వారా, ఆటపాటల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పైన పేర్కొన్న అంశాలన్నింటినీ తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రతి ప్రి ప్రైమరీ పాఠశాలలో నమోదును పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియంను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అక్కడ ఉన్న జిల్లా సైన్స్ అధికారికి ఈ క్రింది అంశాలపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల బాలబాలికలు ఈ సైన్స్ మ్యూజియమును సందర్శించేలా తగు ఏర్పాటు చేయాలని, తదనుగుణంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి తగిన షెడ్యూల్ను రూపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా మ్యూజియం యొక్క సెక్యూరిటీ -సేఫ్టీ కోసం తగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అవి ఎక్కడెక్కడ పెట్టాలో కూడా తగిన పాయింట్స్ సూచించారు. అదేవిధంగా జిల్లా సైన్స్ మ్యూజియం ను సందర్శించే బాల బాలికలకు కావలసిన చల్లటి మంచినీటి వసతి సౌకర్యము ఏర్పాటు చేయడంతో పాటు మ్యూజియం అభివృద్ధికి కావలసిన పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంట జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రచ్చా శ్రీనివాస్, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది రమేష్, 28 ప్రి ప్రైమరీ పాఠశాలల ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత మన చేతుల్లోనే ఉంది

### : ఎస్సై లవ కుమార్

### మద్యం సేవించి వాహనాలు నడపరాదు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి




నారాయణఖేడ్ ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :అందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వట్ పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులతో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్సై లవ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనాల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అలాగే వాహనాలు సక్రమ స్థితిలో ఉన్నవే నడపాలని చెప్పారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్ఫోన్ ఉపయోగించడం, నిద్రలేమితో వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం వాహనదారులతో రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### టీజీఈజెఎసి డిమాండ్



ఏన్కూర్, నేటి శుభోదయ:టీజీఈ జెఎసి (తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ) నిర్ణయానుసారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై ఈ రోజు ఏన్కూర్ మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిల తో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తహశీల్దార్ సిహెచ్. శేషగిరిరావు కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ జిల్లా నాయకులు డిఎస్.నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూడ్ పుల్లయ్య, బి.రాంచంద్, టిపిటిఎఫ్ నాయకులు వెంకటప్పయ్య, పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. గోపి, బత్తుల వెంకటేశ్వర్లు, టిటిఎఫ్ నాయకులు హత్తీరాం మాట్లాడుతూ... పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ.పి.ఎస్ విధానాన్ని పునరుద్ధరించి 01.09.2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, మిగిలిన దీర్ఘకాలికంగా ఉన్న 64 అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని,గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుల పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ సేస్తూ పదోన్నతులు కల్పించాలని కల్పించాలని,కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టిల సర్వీస్ లను క్రమబద్ధీకరించి, టైం స్కల్స్ ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు బి. నాగేశ్వరరావు,ఆవుల నరసయ్య,రమేష్ పూదూరి శేషయ్య,సేవియా, రామకృష్ణ,పి.శ్రీనివాస్, బి.సింగ్యా, జె.నాగేశ్వరరావు, వి.రమేష్,హర్యానాయక్,గిరిమండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పద్మారం గ్రామ ప్రజలకు దాహం తీర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### త్రాగునీటి సమస్య నిర్మూలన కొరకు పద్మారం గ్రామంలో బోర్ ప్రారంభం

### సొంత నిధులతో రెండు బోర్లు మంజూరు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 17: జిల్లేడు చౌదరి గూడ మండలం లోని..పద్మరం గ్రామంలో గ్రామ సర్పంచ్ మోహనచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారి సొంత నిధుల తొ బోర్ పనులు స్థానిక సర్పంచ్ మోహన చారి బోర్ పనులను మొదలు పెట్టడం జరిగింది... ఈ కార్యక్రమం లో కొందుర్గు మాజీ జడ్పీటీసీ సభ్యులు తనయుడు రామకృష్ణ, మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీది గడ్డ బాబురావు,సర్పంచ్ లు రవినాయక్, కన్న జంగయ్య, నందు,జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ లు కాసుల బాద్ ఉప సర్పంచ్ దిమా గణేష్,తుమ్మలపల్లి,ఉప సర్పంచ్ శేఖర్,చెరుకు పల్లి గ్రామ ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, టేకులపల్లి గ్రామ ఉప సర్పంచ్ హాలీం, మాజీ సర్పంచ్ హరి నాయక్, గోపాల్ నాయక్, ప్రేమ్ కుమార్,కృష్ణ ,వార్డు సభ్యులు గౌతమి వంశీ, మమత నరేష్ గౌడ్, సవాద రమేష్, బొమ్మగల్ల రవి,నర్సమ్మ,ఏదిరా నర్సింలు, గణేష్, ఖాబీర్ దాస్, మన్య నాయక్,మాదారం నర్సింలు,భాస్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ గౌడ్,ఎల్క గూడ ఎతీం గ్రామ కమిటీ అధ్యక్షులు వీరన్న,మాజీ దీ=ూ పార్టీ మండల అధ్యక్షులు కోనేరు నర్సింరావు,మాజీ ఎంపీటీసీ లు రాములు, మానయ్య, సింగల్ విండో డైరెక్టర్ నారాయణ గౌడ్, దీ=ూ నాయకులు రమేష్ యాదవ్,నర్సింలు, నవీన్ పటేల్,గాలిగూడ జగదీశ్,చింటూ,నరేష్,శ్రీ రాములు యాదవ్,రెడ్యానాయక్,తిరుపతి యాదవ్,సురేష్,రఘు నందన్,రాజు,రాంచంద్రచారి, గుఱ్ఱం పల్లి లింగని నర్సిములు, వీరచారీ, మనోహర్, సావాద యాదయ్య,పండరయ్య,బోయశ్రీనివాస్,రామస్వామి,రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహమ్మద్ లతీఫ్,హరిశ్వర్ రెడ్డి,శేఖర్,వెంకట్ రెడ్డి,గోవు మొగులయ్య, దర్శన్ గౌడ్,పద్మరం గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు..

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ను అడిషనల్ కలెక్టర్ శ్రీజ శుక్రవారం సందర్శించి, పాఠశాల అభివృద్ధి అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్గా అభివృద్ధి చేసే అవకాశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు అడిషనల్ కలెక్టర్ తెలిపారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితి, ఉపాధ్యాయుల అవసరం వంటి అంశాలను అధికారులు విశ్లేషించారు.పాఠశాలను పబ్లిక్ స్కూల్గా అభివృద్ధి చేస్తే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. అవసరమైన సదుపాయాల కల్పన, మౌలిక వసతుల బలోపేతంపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, ఎంఈఓ నాగిరెడ్డి, పీఆర్డీఈ కరుణాకర్ రెడ్డి, ఏఈ సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు వాసవి దేవి, పంచాయతీమ్ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 29 న ఖమ్మం న్యాయవాదుల సోసైటీ ఎన్నికలు

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: న్యాయవాదుల సోసైటీ ఎన్నికలు ఏప్రిల్ 29 న జరుగుతాయిని, నామినేషన్ ను ఏప్రిల్ 20,21న, నామినేషన్ విత్ డ్రా ఏప్రిల్ 24 న, ఓటింగ్ ఏప్రిల్ 29 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు, కౌటింగ్ సాయంత్రం 4 గంటలకు ఉంటుందని ఎన్నికల అధికారులు గుద్దేటి రమేష్, కూరపాటి శేఖర్ రాజు, కె. స్పందన రెడ్డి లు తెలిపారు.

## టాస్క్ సెంటర్ జాబ్ మేళా ద్వారా 62 మందికి ఉద్యోగాలు

**జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -17, నేటి శుభోదయ:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా పూర్తయిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ..... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 380 మంది అభ్యర్థులు హాజరయ్యారని, అందులో 62 మంది ఎంపిక కాగా, మరో 9 మంది షార్ట్‌లిస్ట్ అయినట్లు పేర్కొన్నారు. కంపెనీ వారీగా ఎంపికైన అభ్యర్థులు: జీపీఇ 14 మంది ఏజే సొల్యూషన్స్ 16 మంది వై ఎస్ కే 26 మంది ఎయిర్టెల్ 6 మంది షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులు: లి వర్కస్ 4 మంది ఎయిర్టెల్ 5 మంది జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, సెంటర్ ఇంచార్జి .కౌసల్య, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర కళాశాల ప్రతినిధుల, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల సంస్థ జిల్లా ఇన్చార్జ్ మేనేజర్గా సునీల్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పౌర సరఫరాల సంస్థ జిల్లా ఇన్చార్జి మేనేజర్గా తుంబూరు సునీల్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ స్థానంలో ఉన్న శ్రీలత ఇటీవల హైదరాబాద్ రేరాకు బదిలీ అయ్యారు.అయితే ఆమె స్థానంలో ఎవరినీ నియమించక పోవడంతో డీవైఎస్ఓగా ఉన్న సునీల్ రెడ్డిని ఇన్చార్జ్గా నియమించారు. ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైన నేపథ్యంలో సజావుగా పర్యవేక్షణ కోసం ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సునీల్ రెడ్డి నియామకం పట్ల పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## వెల్జాల్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణకు ప్రముఖులకు ఆహ్వానం

**-వెల్జాల్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖుల ఆహ్వానం**




నేటిశుభోదయ: తలకొండపల్లి :శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమని రాఘవేందర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో తేదీ 19-4-26 ఆదివారం రోజు 11:00 గంటలకు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ప్రముఖులను ఆహ్వానించడం జరిగింది.మొదటగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు,మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ప్రముఖులకు పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణకు రావాలని కరపత్రాన్ని అందజేసిన వెల్జాల్ గౌడ సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు హాయ్ నరేందర్ గౌడ్, సభ్యులు తిరుమణి లచ్చయ్య గౌడ్,ఆయిల్ మల్లేష్ గౌడ్,తిరుమణి ప్రకాష్ గౌడ్,పబ్బ అభిలాష్ గౌడ్,అనిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకున్నాం :రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని ప్రజాస్వామ్య విజయంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. బిల్లుపై ఓటింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని విపక్షాలు ఐక్యంగా తిప్పికొట్టాయని ఆయన పేర్కొన్నారు. "మహిళా రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నింది. డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించి, దేశ రాజకీయ ముఖచిత్రాన్ని ఏకపక్షంగా మార్చాలని చూశారు. ఆ ప్రమాదాన్ని మేము పసిగట్టాం, అందుకే ఈ బిల్లును అడ్డుకున్నాం" అని రాహుల్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టింది ముమ్మాటికీ మహిళా బిల్లు కాదని, ఇది కేవలం 'డీలిమిటేషన్ బిల్లు' అని ఆయన విమర్శించారు. మహిళా సాధికారత అనేది ఒక సాకు మాత్రమేనని, అసలు లక్ష్యం సీట్ల పెంపు ద్వారా రాజకీయ లబ్ధి పొందడమేనని ఆరోపించారు.- పాత చట్టాన్ని అమలు చేయండి నిజంగా మహిళలపై ప్రేమ ఉంటే, ఇప్పటికే ఆమోదం పొందిన 2023 మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే అమలు చేయండి. దానికి మేం పూర్తి మద్దతు ఇస్తాం. కానీ దానికి డీలిమిటేషన్, జనగణన వంటి ముళ్లు పెట్టవద్దు అని ప్రభుత్వానికి హితవు పలికారు. మహిళా రిజర్వేషన్లకు, డీలిమిటేషన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ ముడిపెట్టవద్దని, రెండింటినీ వేర్వేరుగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఓటింగ్ ద్వారా 'ఇండియా' కూటమి ఐక్యత నిరూపితమైందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కేంద్రం తన మొండి వైఖరిని వీడాలని, దేశ సమాఖ్య స్ఫూర్తిని గౌరవించాలని ఆయన హెచ్చరించారు. బిల్లు వీగిపోవడంతో కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తుండగా, పార్లమెంట్ పరిసరాల్లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## నిర్దవెల్లిలో జయశంకర్ బడి బాట విద్యపై అవగాహన, నమోదు పెంపు లక్ష్యం




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం నిర్దవెల్లి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు ప్రధాన లక్ష్యాలుగా ముందుకు తీసుకెళ్లారు. తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ, అందుబాటులో ఉన్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫామ్‌లు, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు విద్య ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తూ, ప్రతి పిల్లవాడిని పాఠశాలలో చేర్పించడం మనందరి బాధ్యత అని అన్నారు. గ్రామాభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు

# సుప్రీంకోర్టు ఇచ్చిన క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదు అని తీర్పును

**వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది**

**ఈనెల 20న నిరసన కార్యక్రమం క్రైస్తవులు కదలి రాండి**




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 17 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ మట్టెవాడ మండి బజార్ నిజాం పురం నందు సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చి లో శుక్రవారం వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన అన్యాయపు తీర్పును తీవ్రంగా ఖండిస్తూ ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ బి.వినయ్ కుమార్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 25ను తుంగలో తొక్కి క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదు అని తీర్పు చెప్పి దళిత క్రైస్తవుల మనోభావాలను రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఈ తీర్పు విరుద్ధంగా దళిత క్రైస్తవుల హృదయాలను గాయపరిచేదిగా ఉంది అని ఇట్టి తీర్పును క్రైస్తవ లోకము పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఖండిస్తూ ఈనెల 20న సోమవారం నిరసనల తెలియజేస్తామన్నారు.అలాగే అధ్యక్షులు రెవరెండ్ గంధం అరుణ్ జేమ్స్ మాట్లాడుతూ ఈ తీర్పు క్రైస్తవ లోకాన్ని కలిగిస్తుందని దళితులైన క్రైస్తవులలో భయమును పుట్టిస్తుందని ఇది రాజ్యాంగానికి విరుద్ధమైన తీర్పు దీనిని పూర్తిగా ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నాము.జనరల్ సెక్రెటరీ రివర్ అండ్ ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ అలనాడు యూదులకు రాజుగా పుట్టిన ఏసుకు అన్యాయపు తీర్పు ద్వారా సిలువ శిక్ష వేశారు ఈనాడు రాజ్యాంగానికి విరుద్ధమైన తీర్పునిచ్చి మానసికంగా దళిత క్రైస్తవులను ఈ తీర్పు ద్వారా చంపేస్తున్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రెండు తెలుగు రాష్ట్రాలలో భయానికి గురి చేస్తుందని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సమాలోచన చేసి దళిత క్రైస్తవులకు న్యాయం చేయవలసినదిగా కోరుచు నిరసన చేపడుతమన్నారు.ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవరెండ్ సాల్మన్ రాజు,కోశాధికారి రెవరెండ్ గాబ్రియేల్ పాల్,గౌరవ అధ్యక్షులు ఇసంపెల్లి అబ్రహం,వైస్ ప్రెసిడెంట్ రివర్,అధికార ప్రతినిధి జన్ను ప్రభాకర్ లుశమాట్లాడుతూ..నేడు క్రైస్తవులపై పాస్టర్లపై చర్చిలపై సువార్త చేస్తున్న సువార్తికులపై దాడులు విపరీతంగా జరుగుచున్నవి ఈ సమయంలో ఈ తీర్పు దళిత క్రైస్తవులకు ఇంకా ఆందోళన కలిగించేదిగా ఉందని దీనిని ఖండిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని దీనిని హైకోర్టు సమావేశం చేసి తగిన న్యాయం చేయాలన్నారు.తరతరాల నుండి దళితులకు అన్యాయం జరుగుతూనే ఉంది రాజ్యాంగంలో ఉంది ఎవరైనా ఏ మతమైనా స్వీకరించవచ్చు దళితులుగా మాకు క్రైస్తవ్యం నచ్చింది మేము స్వీకరించాం తప్పేముంది అని ఈ తీపు చట్ట విరుద్ధమని ఖండిస్తూ నిరసన తెలియజేశారు.ఈ తీర్పు వల్ల దళితులైన క్రైస్తవులు భయంతో రిజర్వేషన్ మాకు రావా అని ఆందోళన చెందుతున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఒక చేత బైబిల్ ను పట్టుకుందాం మరొక చేత రాజ్యాంగాన్ని పట్టుకొని అనేకులు మన హక్కుల కొరకు మనము పోరాడుతూ మన హక్కులను మనం సాధించుకుందాం అని తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత క్రైస్తవులు ఆల్ డినామినేషన్ అన్ని చర్చల నుండి ఈనెల 20న సోమవారం ఉదయం 10 గంటలకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ,హనుమకొండ హంటర్ రోడ్ లో గల అభిరామ్ గార్డెన్ కు దళిత క్రైస్తవుల పక్షాన పోరాడడానికి ఈ బిల్లును వ్యతిరేకిస్తూ విచ్చేయుచున్నారు అధిక సంఖ్యలో పాస్టర్లు ఫాదర్స్ మిషనరీస్ సర్తికులు సంఘ సభ్యులు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో జూపాక యాకోబు,నలగంటి విల్సన్, జన్ను ప్రభాకర్,లేవి,సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన ట్వీట్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఒక పోస్ట్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. "మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేందుకు కేంద్రం పన్నిన డీలిమిటేషన్ కుట్రను ప్రజాస్వామ్య శక్తులు సమర్థవంతంగా అడ్డుకున్నాయి. ఇది కేవలం ఒక బిల్లు వీగిపోవడం కాదు. సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణల పేరుతో దేశ రాజకీయ సమతుల్యతను దెబ్బతీసేందుకు ఏ శక్తులు ప్రయత్నించినా, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వాటిని తిప్పికొడుతుందని ఈ ఓటింగ్ నిరూపించిందని ఆయన అభిప్రాయ పడ్డారు.

**- మహిళా కోటాపై స్పష్టత**

మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే వాటిని డీలిమిటేషన్, కులగణనతో ముడిపెట్టి కాలయాపన చేయడాన్ని తాము అంగీకరించ బోమని స్పష్టం చేశారు. విపక్ష 'ఇండియా' కూటమి ఎంపీలు ఐక్యంగా నిలబడి, తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడారని ఆయన కొనియాడారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచీ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై గళం విప్పుతున్నారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలను శిక్షించేలా సీట్ల పెంపు ఉండకూడదని ఆయన వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిల్లు వీగిపోవడాన్ని ఆయన తన రాజకీయ విజయంగా కూడా భావిస్తున్నారు.

# కేసీఆర్ మౌనమెందుకు-సూపర్ చాన్స్ మిస్ చేసుకున్నారా

**- ఉద్యమస్ఫూర్తి మరిచారా**

**-- ప్రజాసమస్యలపై ప్రశ్నించరా**



ఎర్రవల్లి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాజకీయ పార్టీలకు చాన్స్ దొరికితే చాలు. పోయిన అధికారాన్ని ఎలాగోలా తిరిగి దక్కించుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నది. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు నానా తంటాలు పడుతోంది. అధికార కాంగ్రెస్ ఏ చిన్న తప్పు చేసి దొరికినా దానిని తమకు పాజిటివ్‌గా మార్చుకుని హస్తం పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తున్నది. సాధారణంగా ప్రతిపక్ష నాయకుడు ఎల్లప్పుడూ అధికార పార్టీని కార్నర్ చేస్తుంటాడు.కానీ, రాష్ట్రంలో అంతా రివర్స్‌లో జరుగుతోంది. ప్రతిపక్షం పాత్రను సైతం అధికార పక్షమే నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించేలా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలపై ప్రతిపక్ష నేత ఇంతవరకూ స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**- ఉద్యమస్ఫూర్తి మరిచారా**

2011లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది.కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఓవైపు శ్రీకాంతచారి బలిదానంతో ప్రజల్లో ప్రత్యేక తెలంగాణ కాంక్ష రగిలింది. సకలజనుల సమ్మెతో అది కాస్త పీక్స్‌కు చేరింది. ఆనాడు ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ వచ్చాక వరుసగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అధికారంలో ఉన్నన్ని రోజులు గంభీరంగా ఉన్న కేసీఆర్ గద్దె దిగాక ఒక్క సారిగా డల్ అయ్యారు.కేవలం ఫాంహౌస్ వేదికగా ఉంటూ ప్రస్తుత ప్రభుత్వం తీరును గమనిస్తున్నారు. అంతేకానీ, ప్రతిపక్ష నాయకుడి హోదాకు తగినట్టు పనిచేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- ప్రజాసమస్యలపై ప్రశ్నించరా**

ప్రస్తుతం రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఆయన బయటకు వచ్చి సర్కారును ప్రశ్నించాలంటే కొత్తగా సమస్య కోసం వెతుక్కోవాల్సిన అవసరం లేదు. కేసీఆర్ బయటకు వస్తున్నారంటే చాలు, ప్రజలే ఆయనకు ఎదురుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటారు. విద్యార్థుల నుంచి రైతుల వరకు, ఉద్యోగుల నుంచి మహిళల వరకు ఇలా ఎవరి సమస్యలు వారివే. ముఖ్యంగా ఖజానా ఖాళీ పేరిట నియోజకవర్గాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సైతం ఆరోపిస్తున్నారు. రైతులు సైతం తమకు యూరియా, సాగు నీరు ఇబ్బందులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.అన్ని రాష్ట్రాల్లో 50 శాతం సీట్లు పెరుగుతాయని, ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని ప్రధాని మోడీ ప్రకటించినా ఉత్తర భారతంతో సమానంగా దక్షిణంలోనూ పెంచాలని ప్రభుత్వాలు దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ఫైట్ చేస్తున్నా ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ మాత్రం దీనిపై స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మంచి అవకాశాన్ని కేసీఆర్ చేజార్చుకున్నారని, రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వంతో కలిసి ఎందుకు కేంద్రాన్ని నిలదీయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## టిజిఇజెఎసి గర్జన నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలో టిజిఇజెఎసి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ధర్నా చేపట్టారు.ప్రభుత్వ వివక్షతా విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నిరసనకారులు, తమ న్యాయమైన హక్కులు మరియు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడి చేసి, తమ సమస్యలను వివరించిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో టిజిఇజెఎసి మండల చైర్మన్ కరుణాకర్ గౌడ్, కన్వీనర్ ప్రకాష్, కో-కన్వీనర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## నేడు శ్రీగిరిలో వసంతోత్సవం

**- వసంతోత్సవం కరపత్రాలను ఆవిష్కరించిన**

**శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి**



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వసంతోత్సవం కార్యక్రమాన్ని ఈ నెల 18 వ తేదీ శనివారం ప్రముఖ వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత



సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు,శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ 18 వ తేదీ ఉదయం 8 గంటల 30 నిమిషాలకు శ్రీవారికి . విశేష స్నపన తిరు మంజనం , సాయంత్రం 6 గంటలకు శ్రీవారి వసంతోత్సవం, 7.30 లకు ఊంజల సేవ, బొల్లాపల్లి ఫణి దీప్తి చే గాత్ర కచేరీ జరుగుతాయనీభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.